

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 26 నుంచి సభ్యత్వ నమోదు

- కొత్తగా జీవితకాల సభ్యత్వాలకు అవకాశం
- రూ.లక్ష కడితే లైఫ్ టైం మెంబర్‌షిప్
- కార్యకర్తల ఇన్సూరెన్స్‌లో ఉదార నిర్ణయం
- రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు
- లీడర్, క్యాడర్ ఎంపవర్‌మెంట్‌కు చర్యలు

2లో


# క్రమశిక్షణే.. మన ఆయుధం!

- రాష్ట్రం, దేశం కోసం పనిచేసే పార్టీ తెదేపా
- అధికారం మనకు పరమావధి కానే కాదు..
- ఐదేళ్లలో గత పాలకుల పాపాలు లెక్కలేనన్ని..
- వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారు...
- కక్ష సాధింపులతో చరిత్ర హీనులుగా మిగిలారు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనది
- మేనిఫెస్టో హామీల గురించి ధైర్యంగా చెప్పండి
- అమలు చేసినవీ.. చేస్తున్నవీ వివరించండి..
- ప్రజలు అనుమానించే పరిస్థితి తెచ్చుకోవద్దు
- కార్యకర్తలకు అండగా ఉండాలి.. న్యాయం చేయాలి
- ఇసుక, లిక్కర్‌లో ఎవ్వరూ జోక్యం చేసుకోవద్దు..
- వైసీపీ నేతలు చేసిన తప్పులు మీరూ చేయొద్దు
- పార్టీకి దిశానిర్దేశం చేసిన అధినాయకుడు చంద్రబాబు
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో విస్తృత భేటీ

ప్రజల నమ్మకాన్ని చూరగొన్న రాజకీయ పార్టీలే పదికాలాలు పరిఢవిల్లతాయి. కూటమిగా పర్పడిన ప్రభుత్వం సంఘటిత శక్తిగా మంచిపనులు తలపెడితేనే.. ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకోగలుగుతాం. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాలి. ప్రభుత్వంలో చివరి ఉద్యోగి తప్పు చేసినా బాధ్యత సీఎందే అవుతుంది. ఎన్డీయేలో ఏ కార్యకర్త తప్పు చేసినా సీఎంనే వేలెత్తి చూపిస్తారు. మీరు మంచి చేసినా, తప్పు చేసినా పార్టీ, ప్రభుత్వానికి వర్తిస్తాయి. అందుకే -అందరికీ ఒకటే చెప్తున్నా. మనం ప్రవర్తించే విధానంపైనే మనకు వచ్చే మెజారిటీలు ఆధారపడి ఉంటాయి. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసపు వాస్తలను ప్రజలకు చెప్పాలని పదు శ్వేతపత్రాలు విడుదల చేశాం. అమరావతి, పోలవరం, విద్యుత్, మద్యం, ల్యాండ్ మాఫియా, లా అండ్ ఆర్డర్, ఆర్థిక వ్యవస్థపై ప్రజలకు రాష్ట్ర పరిస్థితిని వివరించాం. గత ప్రభుత్వంలో మద్యం, ఇసుక, గనులు ఇష్టారీతిన దోచేశారు. గంజాయి రాష్ట్రంగా మార్చేశారు. ఎన్నో అత్యాచారాలకు గంజాయి మత్తే కారణం. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు. యేటా రూ.90 వేల కోట్ల వడ్డీ కట్టాలి. క్లిష్టపరిస్థితిలో పడిన రాష్ట్రం భవిష్యత్ బాగుండాలంటే ఎన్డీయే ఉండాలని ప్రజలు విశ్వసించారు. మనపై నమ్మకం, పవన్‌పట్ల విశ్వాసం, ఇతోధిక సాయంతో రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంటుందన్న ఆశతోనే కూటమిని ప్రజలు గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన గురుతర బాధ్యత మనపై ఉంది.

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2లో



## రెడ్‌బుక్ అంటే జగన్‌కు భయమెందుకు?



- తీరు మారని సాక్షిలో ఇప్పటికీ విషపు రాతలే
- అసత్య వార్తలపై చట్టప్రకారం చర్యలు
- ప్రజాకోర్టులో గెలిచాం.. సాక్షిపై పరువు నష్టం కేసులోనూ గెలుస్తాం
- క్యాలెండర్ ప్రకారమే సూపర్ - 6 పథకాల అమలు
- జగన్‌లా కల్లబొల్లి కబుర్లు చెప్పం, చెప్పింది చేస్తాం
- ఎంఆర్‌పీ ధరలకే మద్యం విక్రయించేలా పకడ్బందీ చర్యలు
- విశాఖపట్నంలో రీజనల్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు
- విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

5లో

## హామీలు నిలబెట్టుకుంటాం

న్యాయవాదులకు మంత్రి లోకేష్ భరోసా

- విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై సీఎంతో చర్చించి నిర్ణయం
- న్యాయవాదులకు ఆరోగ్య భద్రతతో పాటు ప్రత్యేక రక్షణ చట్టం
- విశాఖకు టీసీఎస్ రాక ప్రారంభం మాత్రమే
- అనేక కంపెనీలు తీసుకొస్తాం
- విశాఖ బార్ అసోసియేషన్ సమావేశంలో మంత్రి లోకేష్

6లో



## ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్



- రాష్ట్రంలో తొలిసారి దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షో
- విజయవంతం చేసేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశం

8

## మంత్రి లోకేష్ చొరవ పాఠశాలలకు వీడిన నిధుల గ్రహణం

- పాఠశాలల నిర్వహణకు రూ.100 కోట్లు విడుదల
- కోవిడ్ తర్వాత సుద్దముక్కలకూ రూపాయి విదల్చని వైసీపీ సర్కారు
- వివిధ రకాల గ్రాంట్లు, నిధులు కింద మొత్తం వందకోట్లకు పైగా విడుదల
- పాఠశాలల నిర్వహణ భారంతో ఇబ్బందిపడుతున్న ఉపాధ్యాయులకు ఉపశమనం



6

## కనికరించి.. కష్టం తీర్చండి

- విశాఖలో మంత్రి లోకేష్‌కు వినతుల వెల్లువ
- 44వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ
- మంత్రిని కలిసిన పలువురు నాయకులు, కార్యకర్తలు



4

బతుకుతెరువుకు ఊరొదిలి వెళితే

## భూ కబ్జా చేసేశారు



- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితురాలి ఆవేదన
- భూమిని విడిపించి న్యాయం చేయాలని నేతలకు గోడు
- అర్జీలు స్వీకరించిన వర్ల రామయ్య, టీడీపీ నాయకులు

9

చైతన్యరథం

ప్రజల నమ్మకాన్ని చూరగొన్న రాజకీయ పార్టీలే పదికాలాలు పరిఢవిల్లతాయి. కూటమిగా ఏర్పడిన ప్రభుత్వం సంఘటిత శక్తిగా మంచిపనులు తలపెడితేనే.. ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకోగలుగుతాం. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాలి. ప్రభుత్వంలో చివరి ఉద్యోగి తప్పు చేసినా బాధ్యత సీఎందే అవుతుంది. ఎన్డీయేలో ఏ కార్యకర్త తప్పు చేసినా సీఎంనే వేలెత్తి చూపిస్తారు. మీరు మంచి చేసినా, తప్పు చేసినా పార్టీ, ప్రభుత్వానికి వర్తిస్తాయి. అందుకే -అందరికీ ఒకటే చెప్తున్నా. మనం ప్రవర్తించే విధానంపైనే మనకు వచ్చే మెజారిటీలు ఆధారపడి ఉంటాయి. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసపు వాస్తలను ప్రజలకు చెప్పాలని ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. అమరావతి, పోలవరం, విద్యుత్, మద్యం, ల్యాండ్ మాఫియా, లా అండ్ ఆర్డర్, ఆర్థిక వ్యవస్థపై ప్రజలకు రాష్ట్ర పరిస్థితిని వివరించాం. గత ప్రభుత్వంలో మద్యం, ఇసుక, గనులు ఇష్టారీతిన దోచేశారు. గంజాయి రాష్ట్రంగా మార్చేశారు. ఎన్నో అత్యాచారాలకు గంజాయి మత్తే కారణం. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు. యేటా రూ.90 వేల కోట్ల వడ్డీ కట్టాలి. క్లిష్టపరిస్థితిలో పడిన రాష్ట్రం భవిష్యత్ బాగుండాలంటే ఎన్డీయే ఉండాలని ప్రజలు విశ్వసించారు. మనపై నమ్మకం, పవన్‌పట్ల విశ్వాసం, ఇతోధిక సాయంతో రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంటుందన్న ఆశతోనే కూటమిని ప్రజలు గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన గురుతర బాధ్యత మనపై ఉంది.

– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# క్రమశిక్షణే.. మన ఆయుధం!



- రాష్ట్రం, దేశం కోసం పనిచేసే పార్టీ తెదేపా
- అధికారం మనకు పరమావధి కానే కాదు..
- ఐదేళ్లలో గత పాలకుల పాపాలు లెక్కలేనన్ని..
- వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారు...
- కక్ష సాధింపులతో చరిత్ర హీనులుగా మిగిలారు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనది
- మేనిఫెస్టో హామీల గురించి ధైర్యంగా చెప్పండి
- అమలు చేసినవీ.. చేస్తున్నవీ వివరించండి..
- ప్రజలు అనుమానించే పరిస్థితి తెచ్చుకోవద్దు
- కార్యకర్తలకు అండగా ఉండాలి.. న్యాయం చేయాలి
- ఇసుక, లిక్కర్‌లో ఎవ్వరూ జోక్యం చేసుకోవద్దు..
- వైసీపీ నేతలు చేసిన తప్పులు మీరూ చేయొద్దు
- పార్టీకి దిశానిర్దేశం చేసిన అధినాయకుడు చంద్రబాబు
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో విస్తృత భేటీ

అమరావతి (చైతన్య రథం): 'టీడీపీ ఏనాడూ పదవుల కోసం పని చేయలేదు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. అత్యంత శక్తివంతమైన పార్టీగా ఆవిర్భవించింది. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు టీడీపీ కీలక పాత్ర పోషించింది' అని పార్టీ అగ్రనేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు, ముఖ్యనేతలతో శుక్రవారం సమావేశమయ్యారు. రాజకీయ క్రమశిక్షణే తెలుగుదేశం పార్టీ అత్యంత శక్తివతమైన అయుధమని ఉద్బోధిస్తూ.. వివిధ అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో చంద్రబాబు మట్లాడుతూ...'125 రోజుల పాలనలో మనం చేసిన మంచి పనులు సమీక్షించుకుని ముందుకెళ్లాలి. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎన్డీయే అధికారంలో ఉంది. మొన్నటి ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేశాయి. పార్టీని సమన్వయం చేసుకోవడంతో పాటు మద్దతిచ్చిన ప్రజల ఆశలు నెరవేర్చాలి.

గత ఐదేళ్లు కార్యకర్తలు అన్ని విధాలా నష్టపోయి, త్యాగాలు చేసి కష్టపడ్డారు. కార్యకర్తలు, నేతలు గత ఐదేళ్లలో పడ్డ ఇబ్బందులు ఎప్పుడూ చూడలేదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఏ విభాగంలోనూ ఆడిట్ చేయలేదు. కేంద్రమిచ్చిన నిధులు దారి మళ్లించారు. ఇప్పుడు నిధులు అడుగుతుంటే గతంలో ఇచ్చిన నిధులకు యూసీలు అడుతున్నారు. పంచాయతీలకు ఇవ్వాల్సిన రూ.990 కోట్లు మళ్లించారు. దీంతో రూ.12 వందల కోట్లు రాకుండా పోయాయి. మనం వచ్చాక రూ.990 కోట్లు చెల్లించడంవల్ల రూ.12 వందల కోట్లు పంచాయతీలకు రాబోతున్నాయి. గత పాలకుల వైఫల్యాలను రాష్ట్ర ప్రజలు గ్రహించారు కనుకే.. మనకు పెద్ద మెజారిటీ ఇచ్చారు. టీడీపీ కొత్తగా అధికారంలోకి వచ్చిన పార్టీ కాదు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చాం. దేశ రాజకీయాల్లో కీలక సమయాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించింది. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేశాం. ఎలాంటి పదవులు ఆశించకుండా వాజ్‌పేయ్ ప్రభుత్వంలో పనిచేశాం.

టీడీపీ ఒక విశ్వసనీయత కలిగిన పార్టీ. దేశం కోసం, రాష్ట్రం కోసం మాత్రమే పని చేసింది. ఒక నాయకుడికి, పార్టీకి విశ్వసనీయత రావాలంటే ఎంతో సమయం పడుతుంది. దాన్ని పడగొట్టుకోవాలంటే తక్కువ సమయం చాలు. అది నాకైనా మీకైనా. ప్రతి ఒక్కరం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేద్దాం' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ప్రధాని మోదీ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శనీయం

'ప్రధాని మోదీని చూసి నేర్చుకోవాల్సింది ఆయనకున్న పట్టుదల, కృషి. మూడుసార్లు ప్రధాని అయినా మళ్లీ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తున్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలను దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నారు. దేశంలో ఎవరికీ రాని విజయం మోదీ సాధించారంటే దాని వెనక కఠోరమైన శ్రమ, క్రమశిక్షణ ఉంది. పార్టీలో ఎవరూ తప్పు చేయకుండా చూసుకుంటున్నారు. రాష్ట్రంలో ఐదేళ్లు అరాచకం జరిగింది. దీంతో అంతా ఇబ్బంది పడ్డారు, బాధలు పడ్డారు. నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ నన్ను కలిసిన అనంతరం కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు. బీజేపీ కూడా కలిసి పోటీ చేయడానికి ముందుకొచ్చింది. ఎన్నికల్లో పొలిటికల్ సోషల్ రీ ఇంజనీరింగ్ చేశాం. టీడీపీకి అండగా ఉన్న బీసీలకు ప్రాధాన్యమిచ్చాం. ఒక్కసారి కూడా అసెంబ్లీకిరాని వర్గాలకు సీట్లు ఇచ్చాం. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడానే నినాదమిచ్చాం. ఇప్పుడు గెలిచాం కాబట్టి మన పని అయిపోయిందని అనుకోకూడదు. పార్టీని నమ్ముకున్న వారికి కూడా పొత్తువల్ల సీట్లు ఇవ్వలేకపోయాం. 65మంది కొత్త ఎమ్మెల్యేలు వచ్చారు. యువత, చదువుకున్న వారు వచ్చారు. 18మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు 80 మంది దాకా కొత్తవారు ఉన్నారు. పార్టీ కూడా కుటుంబం లాంటిదే. సమస్యలను పరిష్కరించుకుని ముందుకెళ్లాలి. అనుకున్న ఆశయం కోసం మనం పని చేయాలి. వైసీపీ చేయని తప్పు లేదు. ప్రజల్ని బెదిరించారు. అన్ని విధాలా దందాలకు పాల్పడ్డారు. అందుకే ప్రజలు 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితం చేశారు. వైసీపీ ప్రభుత్వం చేసిన దౌర్జన్యాలు, బెదిరింపులను తట్టుకుని నిలదొక్కుకున్నాం, ఎదిరించాం. ప్రజలకు అండగా ఉన్నాం. అందుకే చరిత్రలోలేని విధంగా 93శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించాం. మన ప్రభుత్వంలో కక్షసాధింపులు ఉండవు. అలాగని తప్పు చేసిన వారిని వదిలిపెట్టం. గత ప్రభుత్వం మాదిరి కక్ష సాధింపులకు పాల్పడితే మనకూ వారికీ తేడా ఉండదు. టీడీపీకి కొన్ని కుటుంబాలు అంకితమయ్యాయి. ప్రాణాలను ఫణంపెట్టి పార్టీకి పనిచేసిన వారిని ఎప్పటికీ మర్చిపోను' అని వ్యాఖ్యానించారు.

## బస్తాలకొద్దీ దోచిన సొమ్ము గుమ్మరించినా గెలవలేదు

'ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఆవిధానం ప్రారం భమైంది.డిసెంబర్ నాటికి పూర్తవుతుంది. దాదాపు 70 శాతం గ్రీవెన్స్ నాకు భూ సమస్యలపైనే వస్తున్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. యాక్ట్ రాకముందే ఇలా జరిగిదంటే వస్తే ఇంకేలా ఉండేదో ఆలోచించాలి. పట్టాదారు పుస్తకంపైనా వారి బొమ్మలు వేసుకున్నారు. హద్దులుదాటి ప్రవర్తించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.1000 పెంచి పింఛన్లు ఇస్తున్నాం. రూ.6వేలు దివ్యాంగులకు, రూ.10వేలు కిడ్నీ బాధితులకు, పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లను 175 ప్రారంభించాం. 203కు పెంచుతాం. ప్రతి నియోజకవర్గంలో

- (మిగతా వివరాలు 3లో)

# 26 నుంచి సభ్యత్వ నమోదు

- కొత్తగా జీవితకాల సభ్యత్వాలకు అవకాశం
- రూ.లక్ష కడితే లైఫ్ టైం మెంబర్‌షిప్
- కార్యకర్తల ఇన్సూరెన్స్‌లో ఉదార నిర్ణయం
- రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు
- లీడర్, క్యాడర్ ఎంపవర్‌మెంట్‌కు చర్యలు



అమరావతి (చైతన్య రథం): దేశంలోనే మొట్టమొదటిసారి కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిన తెలుగుదేశం పార్టీ.. ఆ ఇన్సూరెన్స్ మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతూ అసాధారణ నిర్ణయాన్ని ప్రకటించింది. ఇకనుంచి పార్టీ సభ్యత్వమున్న కార్యకర్తలు మరణిస్తే.. ఇన్సూరెన్స్‌ను రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలు అందిస్తారు. అదేవిధంగా చనిపోయిన కార్యకర్తలకు రూ.10 వేలు మట్టీ ఖర్చులుగా ఇద్దామన్న అగ్రనేత చంద్రబాబు ప్రతిపాదనకు ఆమోదం లభించింది. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ అగ్రనాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన పార్టీ ప్రజా ప్రతినిధుల విస్తృతస్థాయి సమావేశంలో ఈమేరకు నిర్ణయించారు.

ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో పార్టీకి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని సూచనలు చేస్తూ.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారు. అక్టోబరు 26నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పార్టీ అధిష్టానం వెల్లడించింది. సాధారణ సభ్యత్వ రుసుము ఎప్పటిలాగే రూ.100లు. ఈ ఏడాది నుంచి కొత్తగా లైఫ్ టైం సభ్యత్వాన్ని తెదేపా ప్రవేశపెట్టింది. రూ.లక్ష చెల్లించి పార్టీ జీవితకాల సభ్యత్వాన్ని పొందవచ్చు. ఇక -గతంలో ఇన్సూరెన్స్ అందని 73మంది కార్యకర్తల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున బీమా మొత్తం చెల్లించేందుకు పార్టీ నిర్ణయించింది.

ప్రమాద బీమాకింద ఇప్పటి వరకు రూ.102 కోట్లు, సహజ మరణం, ఇతర సమస్యలకు రూ.18 కోట్లు తెలుగుదేశం పార్టీ సాయం అందించింది. విద్యార్థుల చదువు కోసం రూ.2 కోట్ల 35 లక్షలు సాయం చేసింది. లీడర్, క్యాడర్, ఎంపవర్‌మెంట్ ఏర్పాట్లు చేస్తున్నామని, అవినీతి మరక లేకుండా క్యాడర్‌ను ఆర్థికంగా నిలబెట్టే ఆలోచనలు చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది. పార్టీ కోసం పనిచేసిన నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ప్రతి ఎమ్మెల్యే తమ తమ నియోజకవర్గాలలో ఈ తరహా కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ఆదేశించింది.

చైతన్యరథం

# క్రమశిక్షణే.. మన ఆయుధం!







(2వ పేజీ తరువాయి)

ఒకక్యాంటీన్ ఏర్పాటుచేస్తాం.నైపుణ్యగణనకు శ్రీకారం చుట్టాం. స్కిల్స్ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. 1నే ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు అందిస్తున్నాం. గత మద్యం విధానంలో జరిగిన దోపిడీపై విచారణచేస్తూనే నూతన మద్యంపాలసీని తెచ్చాం. నూతన ఇసుక పాలసీ తెచ్చాం. అవతలి వారు చేసిన తప్పులు మనంచేస్తే,ప్రజలు అనుమానిస్తే పార్టీ ఇమేజ్ దెబ్బతింటుంది. వారసత్వంగా వస్తున్న వ్యాపారం చేసుకుంటే ఏమీ కాదు. కానీ జోక్యం చేసుకుంటే ప్రతిష్ఠ దెబ్బతింటుంది. వైసీపీ నేతలు బస్తాలు బస్తాలు డబ్బులు దోచుకున్నారు.కోట్లు ఖర్చుపెట్టారు.. గెలిచారా? నమ్మకం లేకపోతే డబ్బుతో ఏ ఎన్నికా జరగదు.డబ్బులతో ఎన్నికలు జరిగితే 93శాతం సీట్లు వచ్చేవి కాదు"అని సీఎం చంద్రబాబు ఉద్బోధించారు.

## రోడ్లపై వాళ్లు గోతులు పెట్టారు... మనం పూడ్చుతున్నాం

'విజయవాడద వరద సమయంలో రేయింబవళ్లు పని చేశాం. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో వరదలు వచ్చాయి. నీళ్లలోనే నడిచాం. అధికారులను నడిపించాం. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా రూ.450 కోట్లపైన విరాళాలను ప్రజలు అందించారు. ఎప్పుడు వరదలొచ్చినా క్యాంప్‌లు పెట్టి వెయ్యి లేదా రెండు వేలు ఇచ్చేవారు. కానీ మొదటిసారి దేశ చరిత్రలో ఒక్కో ఇంటికి రూ.25 వేలు ఇచ్చాం. వరద సమయంలో నీళ్లు, బిస్కెట్లు, పాలు అందించాం. ఆటోకు రూ.10 వేలు, రూ.3 వేలు బైక్‌లకు ఇచ్చాం. డ్రోన్స్ ద్వారా ఆహారం అందించాం. దాదాపు 10 రోజులు ఉండి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చాం. 4.15 లక్షల మందికి రూ.618 కోట్లు పరిహారం కింద అందించాం. రైతులకు గత పాలకులు రూ.1674 కోట్లు బకాయిలు పెట్టారు. రాగానే అవి విడుదల చేశాం. రైతుల నుండి ధాన్యం కొంటే 48 గంటల్లోనే డబ్బులు అందించే విధానం మళ్లీ తీసుకొచ్చాం. రూ.4,500 కోట్ల నిధులతో పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పనులు ప్రారంభించాం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు. చేపట్టిన పనులు జనవరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలోని రోడ్లన్నీ గోతులు పడ్డాయి. వాటి మరమ్మతులకు రూ.290 కోట్లు విడుదల చేశాం. మరో రూ.446 కోట్లు మళ్లీ విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. రూ.700 కోట్లు దాదాపు రోడ్లపై గుంతలు పూడ్చడానికి ఖర్చవుతుంది. సంక్రాంతికి ముందే రోడ్ల మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించాం. వాళ్లు గోతులు పెట్టారు. వాటిని మనం పూడ్చే కార్యక్రమం చేపట్టాం' అని చంద్రబాబు అన్నారు.

## చరిత్రలోలేని విధంగా గత పాలకుల కక్ష సాధింపులు

'రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా గత పాలకులు కక్ష సాధింపులకు పాల్పడ్డారు. పార్టీ కార్యకర్తల ఆస్తులు, ఆదాయ వనరులు నాశనం చేశారు. మన ప్రభుత్వంలో పనులు చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా విజిలెన్స్ విచారణ పేరిట నిలిపేశారు. మనం అధికారంలోకి వచ్చాక రూ.259 కోట్లు నీరు-చెట్టు, రూ.50 కోట్లు నరేగాలో పెండింగ్ బిల్లులు ఇచ్చాం. కార్యకర్తలకు న్యాయం చేస్తేనే వారు మనకు అండగా ఉంటారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కార మార్గం చూపాల్సిన బాధ్యత మనపై ఉంది. జాబ్ ఫస్ట్ విధానంతో దేశంలోనే మొదటిసారిగా ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చేవారికి ప్రోత్సాహకాలు అదనంగా ఇస్తామని చెప్పాం. 10 శాతం అదనంగా ఉద్యోగాలు కల్పించే వారికి ప్రోత్సాహకాలు మరింత ఇస్తామని ప్రకటించాం. ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలెప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ పార్క్, గ్రీన్ ఎనర్జీ.... ఇలా 6 పాలసీలు తీసుకొచ్చాం. సూపర్ 6 హామీల్లాగే సూపర్ 6 పాలసీలు తెచ్చాం. ఇవి అమలైతే ఏపీ నెంబర్ వన్‌గా అవుతుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కింద అమరావతిలో హెడ్ క్వార్టర్, 5 జోన్లలో 5 ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంట్లో ఒక వ్యవస్థాపకులుండాలి. రతన్ టాటా స్ఫూర్తితోనే ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్‌లు ఏర్పాటు చేస్తాం. ఇందులో రైతులను కూడా భాగస్వాములను చేస్తాం' అని చంద్రబాబు ప్రకటించారు.

## మేనిఫెస్టో హామీల అమలుపై ధైర్యంగా చెప్పండి

'ఎన్నికల మేనిఫెస్టో అమలుపై ధైర్యంగా చెప్పండి. ఇచ్చిన మాట ప్రకారం చెత్తపన్ను రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులు కార్పొరేషన్, గౌడలకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు, అర్చకుల జీతాలు రూ.10 వేలకు పెంపు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనం పెంపు, దీపదీప నైవేద్యాలకు రూ.5 వేల నుండి 10 వేలకు పెంచాం. వేద పాఠశాలల్లో చదువుకున్న వారికి నిరుద్యోగ భృతి రూ.3 వేలు కూడా అందిస్తాం. చేనేత వస్త్రాలకు జీఎస్టీ ఎత్తేయాలని కేంద్రాన్ని కోరతాం. కేంద్రం ఇవ్వకుంటే రీయింబర్స్ చేస్తాం. చేనేత కార్మికుల ఇళ్ల నిర్మాణాలకు అదనంగా రూ.50 వేలు అందిస్తాం. పారదర్శక పాలనలో భాగంగా జీవోలు కూడా ఆన్‌లైన్‌లో పెట్టాం. రాజధాని ఒక్కటే ఉంటుంది. అది అమరావతే. విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుంది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. ఓర్వకల్లు, ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తాం. పోలవరానికి రూ.12,517 కోట్లు మంజూరయ్యాయి. ఫేజ్-1ను రెండేళ్లలో పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం కూడా మళ్లీ ప్రారంభిస్తాం. 95 శాతం చెరువులు, ప్రాజెక్టులు నీళ్లతో కలకలాడుతున్నాయి. ఎప్పుడూ నిండని రిజర్వాయర్లు నీళ్లతో నిండాయి. ప్రతి ఎకరాకూ నీళ్లిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానిస్తాం. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ కోసం రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెడుతున్నారు. దీనికి జెన్‌కోను కూడా భాగస్వామ్యం చేస్తున్నాం. రైతులకు డ్రిప్‌లు అందిస్తున్నాం. పాడి రైతులకు 90 శాతం సబ్సిడీతో షెడ్లు నిర్మిస్తున్నాం. రాజధాని రైతులకు రూ.400 కోట్లు బకాయిలు చెల్లించాం. శాంతిభద్రతల విషయంలోనూ ఉక్కుపాదం మోపుతున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు అందిస్తున్నాం. ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు ఇవ్వడంతోపాటు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడుసెంట్ల స్థలం అందిస్తాం. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తాం. ఆదాయంపెంచి సంక్షేమాన్ని అందిస్తాం. వైసీపీ చేసిన అరాచకం భరించలేక ప్రజలు మనల్ని గెలిపించారు. మనల్ని ప్రజలు గెలిపించారు. మళ్లీ గెలవాలంటే ఎన్డీయే చేసే పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ప్రజాప్రతినిధులకు ఉద్బోధించారు.



# కనికరించి..
# కష్టం తీర్చండి

- విశాఖలో మంత్రి లోకేష్‌కు వినతుల వెల్లువ
- 44వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ
- మంత్రిని కలిసిన పలువురు నాయకులు, కార్యకర్తలు



విశాఖపట్నం(చైతన్యరథం): రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం రాత్రి విశాఖ చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. శుక్రవారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో 44వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### విశాఖవాసుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు

బర్మా కాందిశీకుల భూములు అన్యాక్రాంతం చేస్తున్న వారు, అందుకు మద్దతిస్తున్న వారిపై చర్యలు తీసుకుని, తమకు ఆయా భూముల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని బర్మా ఆంధ్రా కాందిశీకుల కేంద్ర సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బర్మా కాందిశీకులు, వారి సంతతికి చెందిన 7వేల కుటుంబాలకు పైగా విశాఖకు తరలి వచ్చాయని తెలిపారు. తమకు ఉద్యోగం, వ్యాపార రుణాలు, ఇల్లు నిర్మించి ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

2013వ సంవత్సరం రిక్రూట్‌మెంట్ డ్రైవర్లను రెగ్యులర్ చేయాలని ఆర్టీసీ కాంట్రాక్ట్ డ్రైవర్లు.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో 2013లో ఎంపికైన తమను 2022లో విధుల్లోకి తీసుకున్నారన్నారు. దీంతో సర్వీసు చాలా నష్టపోయామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో తమకు పీఆర్సీ కూడా అమలు చేయలేదన్నారు. ఉద్యోగ భద్రత లేక ఆందోళన చెందుతున్నామని, పీఆర్సీ వర్తింపజేయడంతో పాటు తమను క్రమ బద్ధీకరించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

విశాఖ భీమునిపట్నంలో మొత్తం నగదు చెల్లించి తాము కొనుగోలు చేసిన 78సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా వైసీపీ నాయకుల అండతో అక్రమాని వెంకటరావు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, విచారించి తగిన న్యాయం చేయాలని నకేళ్లా సోమరాజు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

గత వైసీపీ పాలనలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ వార్త విని తన భర్త గుండెపోటుతో మరణించాడని, దీంతో తమ కుటుంబానికి ఎలాంటి ఆధారం లేకుండా పోయిందని అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కండపాలెంకు చెందిన ముచ్చకర్ల ధారాలక్ష్మి.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. వడ్డాది కేజీబీవీలో ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అధికారులు చేసిన తప్పునకు న్యాయం కోసం పడిగాపులు కాస్తున్నానని విశాఖ రూరల్‌కు చెందిన కే.చిన్నారావు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. 2012లో వుడా అనుమతులు ఉన్న 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేశానని తెలిపారు. 1981లో సొసైటీకి దాఖలైన సదరు భూమిని 35 ఏళ్ల దర్వాత నిషేధిత జాబితాలో చేర్చారన్నారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఉద్యోగ విరమణ అనంతరం వచ్చిన నగదును కుమార్తెల వివాహం కోసం అగ్రిగోల్డ్‌లో పొదుపు చేశానని, సంస్థ బోర్డు తిప్పేయడంతో రోడ్డున పడ్డామని శ్రీకాకుళానికి చెందిన గంగాడ కోర్లమ్మ.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తంచేశారు. తమకు ఎలాంటి ఆధారం లేదని, తమ డిపాజిట్ తిరిగి చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఇంజినీరింగ్ చదివిన తనకు ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖకు చెందిన బత్తుల దుర్గా ప్రణీత్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన ఉద్యోగం కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

బీసీఏ కంప్యూటర్స్, ఎంబీయే చదివిన తన కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖకు చెందిన అనసూరి మధుసూదనరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

షెడ్యూల్ కులానికి చెందిన తనకు రేషన్ దుకాణం మంజూరు చేసి ఆదుకోవాలని విశాఖ కంచరపాలెంకు చెందిన మోర్ల రాజారావు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఇలా ఉంటే పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్‌ను పలువురు నాయకులు, కార్యకర్తలు కలిశారు. అనంతరం వారితో మంత్రి లోకేష్ ఫొటోలు దిగారు.












చైతన్యరథం

# రెడ్‌బుక్ అంటే జగన్‌కు భయమెందుకు?

- తీరు మారని సాక్షిలో ఇప్పటికీ విషపు రాతలే
- అసత్య వార్తలపై చట్టప్రకారం చర్యలు
- ప్రజాకోర్టులో గెలిచాం.. సాక్షిపై పరువు నష్టం కేసులోనూ గెలుస్తాం
- క్యాలండర్ ప్రకారమే సూపర్ - 6 పథకాల అమలు
- జగన్‌లా కల్లబొల్లి కబుర్లు చెప్పం, చెప్పింది చేస్తాం
- ఎంఆర్‌పీ ధరలకే మద్యం విక్రయించేలా పకడ్బందీ చర్యలు
- విశాఖపట్నంలో రీజనల్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు
- విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం (చైతన్యరథం): ఎర్ర బుక్కు చూస్తే జగన్ ఎందుకు భయపడుతున్నారని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. గత ఐదేళ్లలో చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బంది పెట్టిన అధికారులు, వైసీపీ నాయకులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటానని చెప్పిన మాటకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. సాక్షి పత్రికపై వేసిన పరువు నష్టం కేసు విచారణకు శుక్రవారం విశాఖ కోర్టుకు వచ్చిన మంత్రి లోకేష్ కోర్టు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ... తాను అంబేద్కర్ రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్నానన్నారు. నేను పాదయాత్ర చేస్తుంటే జీఓ 1 తెచ్చి అడ్డుకోవాలని చూశారు, గతంలో టీడీపీ తరపున వాదించిన అడ్వకేట్లపై కూడా దాడులు చేశారు, వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. 2019లో బ్లూమీడియా సాక్షి విశాఖ ఎడిషన్‌లో నాపై ఫేక్ న్యూస్ ప్రచురించింది. దానిపై నేను రూ.75 కోట్లకు పరువు నష్టం దావా వేశాను. వాదనలు, క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగుతున్నాయి. నేను ఈ విచారణలకు వచ్చినప్పుడు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ వాహనంగానీ, వసతిగానీ వినియోగించలేదు. విమాన టిక్కెట్లు కూడా నేనే కొనుక్కుంటున్నాను. ప్రజాజీవితంలో మేం బాధ్యతగా మెలిగే వాళ్లం. మూడోసారి విశాఖకు వచ్చాను. నేను పాదయాత్రలో వాడిన బస్సులోనే విశాఖపార్టీ కార్యాలయంలో బసచేస్తున్నా. టీడీపీ ఆవిర్భవించాక అరుసార్లు అధికారాన్ని చేపట్టినప్పటికీ మేం ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదు, ప్రజల జీవన స్థితిగతులను మార్చడానికే టీడీపీ అధికారాన్ని వినియోగించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజాకోర్టులో ఎన్డీయే కూటమి విజయం సాధించింది, విశాఖ కోర్టులో కూడా మేం విజయం సాధిస్తామన్న నమ్మకం ఉంది. ఇప్పటికీ సాక్షిలో ఎటువంటి మార్పు కనబడటం లేదు. 2014-19 మధ్యవైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు,2019-24 మధ్య అధికారంలో ఉన్నప్పుడూ మాపై అనేకతప్పుడు వార్తలు ప్రచురించారు. అందుకే వైసీపీని ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు, ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలు చెబితే బాగుంటుంది.తప్పుడు వార్తల పరంపర కొనసాగిస్తే ప్రభుత్వం,తెలుగుదేశంపార్టీలు వదిలిపెట్టవు.చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి, కేసులు పెడతాం. తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### క్యాలండర్ ప్రకారమే సూపర్ - 6 పథకాల అమలు

సూపర్ సిక్స్ పథకాల అమలుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ పథకాల అమలుకు మావద్ద క్యాలండర్ ఉంది.దాని ప్రకారమే ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి పెన్షన్ సొమ్ము పెంచి ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. నిరుద్యోగులకు మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చాం.విద్యావ్యవస్థను కూడా బలోపేతం చేస్తున్నాం. వివిధ సామాజిక వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం పలు కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. జగన్ మాదిరి కల్లబొల్లి కబుర్లు చెప్పం. గత ఎన్నికల సమయంలో ఆయన చెప్పిన సంపూర్ణ మద్య నిషేధం, సీపీఎస్ రద్దు ఏమయ్యాయి? నోటికొచ్చినట్లు మాట్లాడటం పద్ధతికాదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### మద్యం ఎంఆర్‌పీ ధరలకు అమ్మాల్సిందే

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మద్యం షాపుల్లో ఎంఆర్‌పీ ధరలకే మద్యం విక్రయించాలి. కొత్తగా ప్రారంభించిన ప్రైవేటు మద్యంషాపుల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న వార్తలపై స్పందిస్తూ షాపులు ప్రారంభించి రెండురోజులే అయింది. పకడ్బందీగా విజిలెన్స్ ఏర్పాటుచేసి, ఎంఆర్‌పీ అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాల్లో అక్రమాలకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది. నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు.

### విశాఖలో రీజనల్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు

ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్‌లో భాగంగా సింగిల్‌విండో విధానంలో అనుమతులు ఇచ్చేలా యువ ఐఏఎస్ అధికారి సారథ్యంలో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడిబి)ని ఏర్పాటుచేశాం. దీంతోపాటు రీజనల్ బోర్డులు కూడా ఏర్పాటు చేసి, సులభతరంగా పరిశ్రమలకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. విశాఖలో కూడా ఒక రీజనల్ బోర్డు ఏర్పాటుచేస్తాం. దీనిద్వారా నిరుద్యోగ యువతకు లక్షలాది ఉద్యోగాలు లభిస్తాయి. 2029లో ప్రభుత్వం మారిపోతే పరిస్థితి ఏమిటన్న ఆందోళన పెట్టుబడిదారుల్లో ఉండటం సహజమే. జగన్ ప్రభుత్వ హయాంలో చాలా పరిశ్రమలు రాష్ట్రం నుంచి పరారయ్యాయి. అమర్ రాజా బ్యాటరీస్‌పై వేధింపులకు పాల్పడ్డారు. దీనివల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్ర ప్రజలు. మళ్లీ రాష్ట్రంలో జగన్ అరాచక పాలన రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలదే. త్వరలోనే విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. మరికొన్ని కంపెనీలతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి. కార్యరూపం దాల్చాకవాటిపై స్పష్టతఇస్తా.ఇచ్చిన మాట ప్రకారం ఐదేళ్లలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. ఎన్‌డీఏ ప్రభుత్వం ఉన్నంత వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనీయం. దీనిపై ఇప్పటికే ఎంపీ, ఎమ్మెల్యేలందరం సమావేశమై స్పష్టత ఇచ్చామని మంత్రి లోకేష్ అన్నారు.

### న్యాయపరమైన చిక్కులు తొలగించి నామినేటెడ్ పదవుల భర్తీ

నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. జగన్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనాలోచిత చర్యలవల్ల పలు కార్పొరేషన్లు కాంప్లికేటెడ్‌గా మారాయి. న్యాయపరమైన చిక్కులను తొలగించి పదవులను భర్తీచేస్తాం. విశాఖతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లేదన్నది అవాస్తవం. తెలుగుదేశంపార్టీ ఒక పెద్ద కుటుంబం, చిన్నచిన్న సమస్యలు ఉంటే కూర్చుని పరిష్కరించుకుంటాం. బ్లూ మీడియాకు దీనిపై అంత ఉత్సుకత ఎందుకని మంత్రి లోకేష్ ప్రశ్నించారు.

### త్వరలో వాట్సాప్ ద్వారా బర్త్, డెత్ సర్టిఫికెట్లు

బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీకి గత ప్రభుత్వంలో ఎటువంటి విధివిధానాలు లేవు. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్టీజీఎస్ శాఖ ద్వారా త్వరలోనే బర్త్, డెత్ సర్టిఫికెట్లతోపాటు క్యాస్ట్, మ్యారేజి వంటి సర్టిఫికెట్లను ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా వాట్సాప్ ద్వారా అందించేలా చర్యలు తీసుకుంటాం. ఉద్యోగుల డీఏ, డీఏ, సరెండర్ లీవుల వంటివి గత ప్రభుత్వం రూ.8 వేల కోట్లు పెండింగ్‌లో పెట్టింది. వాటన్నింటినీ ఒకేసారి ఇవ్వడం కష్టం, పద్ధతి ప్రకారం వాటన్నింటినీ అందజేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు.

### రుషికొండపై ఆలోచించి నిర్ణయం

మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక్కడు ఉండటానికి రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎన్‌జీటీ రూ.200 కోట్లు ఫైన్ వేసింది. ఒక వ్యక్తి బతకడానికి ఇంత సొమ్ము ఖర్చుచేయడం అవసరమా? ఈ డబ్బుతో లక్షలమంది గూడులేని పేదలకు ఇళ్లు లభించేవి. రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేయాలనే విషయమై ఆలోచించి ఒక సముచితమైన నిర్ణయం తీసుకుంటాం. అప్పటివరకు దానిని జాగ్రత్తగా పరిరక్షించాల్సి ఉంది. అందుకోసం ప్యాలెస్ చుట్టూ ఉన్న రెండు రోడ్లలో ఒకటి మూసివేసి ఉంచారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రెండో రహదారిని ప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

### నవంబర్ -డిసెంబర్‌లో పూర్తిస్థాయి బడ్జెట్

నవంబర్, డిసెంబర్ నెలల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతాం. విశాఖలో ఫ్రీహోల్డింగ్ భూములపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక రెవిన్యూ మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన 117 జీఓపై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నెలరోజుల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ఉచిత ఇసుక విధానంలో లోపాలను సరిచేస్తాం.

2019లో ఏ ధరకు ఇసుక లభించిందో అదే ధరకు ఇసుక లభ్యమయ్యేలా చూస్తాం. యూనివర్సిటీల్లో కొత్త వీసీల నియామకానికి సెర్చ్ కమిటీ ఏర్పాటు కావాల్సి ఉంది. వీసీల నియామకం పూర్తిచేశాక ఆయా యూనివర్సిటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తాం. పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో భాగంగా త్వరలో ఏజెన్సీలోని పాఠశాలలను కూడా సందర్శిస్తానని మంత్రి లోకేష్ చెప్పారు.

# సాక్షిపై పరువు నష్టం కేసు విశాఖ కోర్టుకు మంత్రి లోకేష్

విశాఖపట్నం: తనపై సాక్షి పత్రిక రాసిన తప్పుడు కథనానికి సంబంధించి వేసిన పరువు నష్టం కేసులో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం విశాఖలో 12వ అదనపు జిల్లా కోర్టుకు హాజరయ్యారు. 2019 అక్టోబర్ 22న 'చినబాబు చిరుతిండి- రూ.25 లక్షలండి' శీర్షికన సాక్షిలో అసత్య కథనాన్ని ప్రచురించారు. అవాస్తవ కథనాలు ప్రచురించిన సాక్షిపై మంత్రి లోకేష్ రూ.75 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఉద్దేశపూర్వకంగా తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించడంపై ఈ కేసు దాఖలు చేశారు. గత ఆగస్టు 29న తొలిసారి క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయింది. శుక్రవారం మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్‌కు మంత్రి హాజరయ్యారు.

సాక్షి పత్రిక తప్పుడు కథనాలపై నారా లోకేష్ న్యాయ పోరాటం చేస్తున్నారు. సాక్షి పత్రిక నోటీసులకు స్పందించకపోవడంతో లోకేష్ పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం వేశారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ప్రచురించిన తేదీల్లో.. తానసలు విశాఖలోనే లేనని లోకేష్ తెలిపారు. మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్ట్‌లో ఎటువంటి ప్రొటోకాల్ సౌకర్యాలు స్వీకరించలేదని లోకేష్ స్పష్టం చేశారు.





# మంత్రి లోకేష్ చొరవ

# పాఠశాలలకు వీడిన నిధుల గ్రహణం

- పాఠశాలల నిర్వహణకు రూ.100 కోట్లు విడుదల
- కోవిడ్ తర్వాత పాఠశాలల్లో సుద్దముక్కలకు కూడా రూపాయి విదల్చని వైసీపీ సర్కారు
- కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ రాకతో స్కూళ్లకు మహర్దశ
- వివిధ రకాల గ్రాంట్లు, నిధులు కింద మొత్తం వందకోట్లకు పైగా విడుదల
- పాఠశాలల నిర్వహణ భారంతో ఇబ్బందిపడుతున్న ఉపాధ్యాయులకు ఉపశమనం



అమరావతి(చైతన్యరథం): విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో పాఠశాలల నిర్వహణకు వంద కోట్ల రూపాయలకు పైగా విడుదలయ్యాయి. దీంతో పాఠశాలల నిర్వహణ నిధుల కోసం వ్యయప్రయాసలు భరించే ప్రధానోపాధ్యాయులకు ఉపశమనం లభించనుంది. పాఠశాలల్లో సుద్దముక్కలకు కూడా రూపాయి నిధులివ్వని వైసీపీ ప్రభుత్వ తీరుతో పాఠశాలల నిర్వహణ ఖర్చుల భారం ప్రధానోపాధ్యాయులపై పడేది. కోవిడ్ తర్వాత పాఠశాలలకు సంబంధించిన కాంపోజిట్ గ్రాంట్లను, మండల రిసోర్సు కేంద్రాల నిర్వహణ నిధులను సైతం వైసీపీ ప్రభుత్వం విడుదల చేయలేదు. నిధుల లేమితో పాఠశాలలు సమస్యల వలయాలుగా మారిన దుస్థితి రాష్ట్రవ్యాప్తంగా ఉందని గుర్తించిన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నిధుల విడుదలకు మార్గం సుగమం చేశారు.

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చొరవతో 2024-25 సంవత్సరానికి గానూ ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 855 పీఎంశ్రీ పాఠశాలలకు వార్షిక గ్రాంట్ల వినియోగం కింద మొత్తం రూ. 8.63 కోట్లు, కేజీబీవీల్లో డైట్-మెయింటెనెన్స్ ఖర్చులకు రూ.35.16 కోట్లు, మండల రిసోర్సు కేంద్రాలకు రూ.8.82కోట్లు విడుదల చేశారు. రాష్ట్రంలో మిగిలిన 40,728 ప్రాథమిక, మాధ్యమిక, సీనియర్ సెకండరీ పాఠశాలలకు కూడా రూ.51.90 కోట్లు స్కూల్ కాంపోజిట్ నిధులు ఇచ్చారు. ప్రతి పాఠశాలకు 50శాతం చొప్పున కాంపోజిట్ గ్రాంట్లు రెండు మూడు రోజుల్లో విడుదల చేయనున్నారు. ఈ నిధులు ఆయా పాఠశాలల నిర్వహణకు, నిరంతర అభివృద్ధికి, పాఠశాల పరిశుభ్రత, స్వచ్ఛత కార్యక్రమాలకు, విద్యుత్ చార్జీల చెల్లింపులు, సుద్దముక్కలు, డస్టర్లు, చార్టులు, పాఠశాల విద్యా సామగ్రి (టీఎల్ఎం), రిజిస్టర్లు, రికార్డులు తదితర స్టేషనరీ కొనుగోలు చేయడానికి వెచ్చించేందుకు కేటాయించారు. పాడైపోయిన పాఠశాల సామగ్రి, వినియోగపడని క్రీడా సామగ్రి మరమ్మతులకు నిధులు అందుబాటులోకి తెచ్చారు. పాఠశాలల్లో ప్రయోగశాలలు, ఇంటర్నెట్, నీరు, ఉపకరణాలు కోసం ఈ నిధులు ఖర్చు చేయొచ్చు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పలు సమస్యలు గుర్తించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, అధికారులతో చర్చించిన తరువాత అత్యవసరంగా నిధులివ్వాల్సిన అవసరం ఉందని గుర్తించి భారీగా నిధులు విడుదల చేశారు.

# హామీలు నిలబెట్టుకుంటాం

## న్యాయవాదులకు మంత్రి లోకేష్ భరోసా



- విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై సీఎంతో చర్చించి నిర్ణయం
- న్యాయవాదులకు ఆరోగ్య భద్రతతో పాటు ప్రత్యేక రక్షణ చట్టం
- విశాఖకు టీసీఎస్ రాక ప్రారంభం మాత్రమే
- అనేక కంపెనీలు తీసుకొస్తాం
- విశాఖపట్నం బార్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేష్

విశాఖపట్నం(చైతన్యరథం): ఎన్నికల ముందు న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. విశాఖలోని జిల్లాకోర్టు నూతన భవన సముదాయంలో శుక్రవారం నిర్వహించిన విశాఖపట్నం బార్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీలో ఉన్న నాయకులందరం చట్టాన్ని గౌరవిస్తామన్నారు. ఇక్కడ రాజకీయాలు మాట్లాడటం లేదు. యువగళం పేరుతో 222రోజుల పాటు 3,132 కి.మీల పాదయాత్ర చేశా. ప్రతిరోజూ ఎంతోమందిని కలిసి వారి సమస్యలు తెలు సుకున్నా. అందులో భాగంగానే న్యాయవాదులు పడుతున్న ఇబ్బందులు, కష్టాల గురించి తెలుసుకున్నా. నాపైన కూడా బాధ్యత పెరిగింది. న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం. న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు విషయంలో.. ఆరోగ్యశ్రీయే కాకుండా కేంద్రప్రభుత్వ ఆరోగ్య పథకంతో అనుసంధానం చేసి మెరుగైనస్కీమ్ తీసుకురావాలనేది మా లక్ష్యం. కొంచెం సమయం ఇవ్వండి. సంక్షేమ పథకాలకు సంబంధించి వయస్సు పరిమితిని సడలించాలని కోరారు. దీనిపైనా చర్యలు తీసుకుంటాం. పెండింగ్‌లో ఉన్న కోర్టు భవనాల పనులుపూర్తిచేస్తాం. ఇళ్లనిర్మాణం, ఇంటి పట్టాలు అందిస్తాం. న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ రోజు నా ప్రత్యర్థి లాయర్ నన్ను ఏమైనా ప్రశ్నించే స్వేచ్ఛ ఉంది. కానీ గతంలో అలాంటి స్వేచ్ఛ ఉండేది కాదు. కోర్టులో వాదించి బయటకు వస్తే లాయర్లపై దాడిచేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మీరందరూ మర్చిపోయారు కానీ, కార్యకర్తలను కాపాడేందుకు మాచర్లకు వెళ్లిన మా లాయర్ పారా కిషోర్‌పై వైసీపీ మూకలు తీవ్రంగా దాడికి తెగబడ్డారు. వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దుపై పరిశీలిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై సీఎంతో చర్చించి నిర్ణయం

విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై అందరూ అడిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై న్యాయవాదులు పెద్దఎత్తున పోరాడారు. ఆ చట్టం అమలై ఉంటే మన భూములు మన చేతుల్లో ఉండేవి కావు. గత పాలకులు ఎప్పుడూ ఈ విధంగా కూర్చొని మాట్లాడలేదు. పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదు మాది. చేయగలిగినది తప్పకుండా చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### విశాఖలో టీసీఎస్ రాక ప్రారంభం మాత్రమే

విశాఖలో ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది. రాజకీయంగా, కొన్ని కారణాల వల్ల నేను మంగళగిరిని ఎంచుకున్నా. విశాఖను అభివృద్ధి చేసేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి. మొదటి వంద రోజుల్లో ఒక్క ఐటీ కంపెనీ అయినా ఇక్కడకు తీసుకువస్తానని హామీ ఇచ్చా. 120రోజులు పట్టింది. టీసీఎస్‌ను గర్వంగా తీసుకువచ్చాం. ఇది ప్రారంభం మాత్రమే. సీఎం చంద్రబాబుకి విశాఖపై ఎనలేని ప్రేమ ఉంది. ఇక్కడికి అనేక పరిశ్రమలు తీసుకువస్తాం. ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ వస్తాయి. సెజ్‌ను కూడా తీసుకువస్తాం. 2019లో ఆర్థికంగా అభివృద్ధి చెందిన పట్టణాల్లో విశాఖ 9వ స్థానంలో ఉంటే గత వైసీపీ పాలనలో 10వ స్థానానికి పడిపోయింది. ఎకనామిక్ యాక్టివిటీ ఆగిపోయింది. దీనిని పునరుద్ధరిస్తాం. పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువస్తాం. ఎయిర్ పోర్ట్, మెట్రో ప్రాజెక్టు, స్పెషల్ ఎకనమిక్ జోన్లు తీసుకువస్తాం. గతంలోనే విశాఖలో మాకు 4 స్థానాలు కట్టబెట్టారు. అలాంటి విశాఖను మేం మర్చిపోబోమని మంత్రి లోకేష్ అన్నారు.

### విశాఖ ప్రజలు ఆశీర్వదించారు, దీవించారు

కుప్పం కంటే మంగళగిరిలో నాకు ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని నేను చంద్రబాబుతో ఛాలెంజ్ చేశా. ఫలితాల రోజు మంచి మెజార్టీ ఇచ్చారని ఆనందపడ్డా. కానీ విశాఖ ప్రజల వల్ల ఆ ఆనందం ఎక్కువ సేపు లేదు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన నియోజకవర్గాలు గాజువాక, భీమిలి తర్వాత మూడో స్థానంలో మంగళగిరి నిలిచింది. విశాఖ ప్రజలు ఆశీర్వదించారు, దీవించారు. విశాఖను అభివృద్ధి చేస్తాం. టీసీఎస్ రావడం అందులో తొలి అడుగు మాత్రమే. లాయర్లకు కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై వివరాలు తీసుకుని ముందుకువెళ్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

### రాష్ట్రం మైనస్ నుంచి మొదలైంది

ఈ రోజు రాష్ట్రం మైనస్ నుంచి మొదలైంది. 2014లో జీరోలో ఉంటే 2024లో మైనస్‌లో ఉన్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే ప్రభుత్వం నడిపించు కోగలుగుతున్నాం. లేకపోతే పరిస్థితి దారుణంగా ఉండేది. వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.2,500 కోట్లు బకాయిలు పెట్టింది. విద్యార్థులకు అందించిన చిక్కీలు, గుడ్లకు కూడా రూ.250 కోట్లు బకాయిలు పెట్టారు. ఆరోగ్యశ్రీకి రూ.2వేల కోట్లు బకాయిలు పెట్టారు. వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

### హామీలన్నీ నెరవేరుస్తాం: ఎంపీ శ్రీభరత్

విశాఖ ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పారు. జిల్లాకోర్టులో అటెండర్లకు జీతాలు సక్రమంగా అందడం లేదని చెబుతున్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే టీసీఎస్ ద్వారా 10వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. లాయర్లకు నిరుద్యోగ భృతికింద రూ.3 వేలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామన్నారు.

విశాఖపట్నం బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు బి.సత్యనారాయణ మాట్లాడుతూ.. విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయాలని కోరారు. దీంతో పాటు లాయర్లకు కమ్యూనిటీ భవనం నిర్మించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. విశాఖ ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆదరించారన్నారు.

అనంతరం మంత్రి లోకేష్‌ను బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు.





చైతన్యరథం

# సమస్యలు తీర్చి సాయం చేయండి



- మంత్రి నారా లోకేష్‌కు వినతుల వెల్లువ
- విశాఖ పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున చేరుకున్న ప్రజలు
- రెండోసారి ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్

విశాఖపట్నం(చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు శుక్రవారం సాయంత్రం విశాఖలోని జిల్లా పార్టీ కార్యాలయానికి ప్రజలు, నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చారు. అంతకు ముందు ఉదయం ఒకసారి ప్రజాదర్బార్ నిర్వహించిన ప్పటికీ, వివిధ సమస్యలతో బాధపడుతూ వచ్చిన వారి కోసం మంత్రి లోకేష్ మరోసారి ప్రజాదర్బార్ నిర్వ హించారు.దీంతో పలువురు మంత్రిని స్వయంగా కలిసి సమస్యలు విన్నవించారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతగొందిలో గిరి జన కుటుంబానికి చెందిన బసరం రత్నాలమ్మ. మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఇటీవల తన భర్త అనారోగ్యానికి గురై మరణించాడని, ముగ్గురు పిల్లల పోషణ భారంగా మారిందని కన్నీటిపర్యంతమయ్యారు. బీఎస్సీ, బీఈడీ చదివిన తనకు ఏదైనా ఉద్యోగం కల్పిం చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత అభ్యర్థులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించి గిరిజన ప్రాంత నిరుద్యోగు లకు న్యాయం చేయాలని పాడేరుకు చెందిన కిల్లు వెంకట రమేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం నడుపూరు శివారులోని మెడిటెక్ ఏఎంటీజడ్‌కు 200మంది రైతు ల నుంచి భూములు సేకరించారని, వాటికి పరిహారం చెల్లించడంతోపాటు జోన్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశా లు కల్పించాలని ఎంపి సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఖాళీగా ఉన్న ఉర్దూ ఎస్జీటీ పోస్టులను మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో చేర్చాల ని ఎస్.ఆలమ్ రాజా, అబ్దుల్ రజాక్ కోరారు.

విశాఖలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆటో నగర్‌కు కేటాయించిన భూమిని ప్లాట్లుగా విభజించి అర్హులకు కేటాయించాలని స్మార్ట్ విశాఖ ఆటో పార్ట్స్ అండ్ స్క్రాప్ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2015నుంచి అతిథి అధ్యాపకులగా పనిచేస్తున్న వారిని ఎంటీఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్ వ్యవస్థలో విలీనం చేయాలని ఏపీ గవర్నమెంట్ జూనియర్ కళాశాల గెస్ట్ అధ్యాపకుల అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలుతీసుకుంటామని మంత్రి హామీఇచ్చారు.అనంతరం తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలో కలిసి ఫోటోలు దిగారు.

















## వరద బాధితులకు దాతల విరాళాలు

### మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత

విశాఖపట్నం(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకొచ్చారు. విశాఖ లోని జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. కష్టకాలంలో బాధితులకు అండగా నిలిచిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

విరాళాల వివరాలు...

విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ తరపున ప్రతినిధులు– రూ.79,95,116.

ఏపీ ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(ఏపీఎఫ్ యూటీఏ) ప్రతినిధులు - రూ.లక్ష.

విశాఖకు చెందిన ఎస్.జోగేంద్ర– రూ.లక్ష.








# విలువలు వల్లిస్తున్న జగన్మంత్రి!?

*కోట్ల రూపాయలమేర ఆర్థిక నేరాలు. పదుల సంఖ్యలో సీబీఐ, ఈడీ కేసులు. ఏళ్ల తరబడి సాగుతోన్న వాయిదాలు. న్యాయస్థానాల పిలుపును నిర్లక్ష్యం చేస్తూ... లొసుగులతో చట్టంనుంచి తప్పించుకుంటూ.. పబ్లిక్‌లో సుమతీ శతకాలు వల్లిస్తున్న నిలువెత్తు నేరగాడి పేరు -జగన్! అలాంటి వ్యక్తి విలువలు, విశ్వసనీయతల గురించి పచ్చిగా మాట్లాడుతుంటే -ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. కుట్రలు, కుతంత్రాలతో రగిలిపోయేవాళ్లకు లోకమంతా అదే తీరున కనిపిస్తుందని చెప్పడానికి నిలువుటద్దం కూడా -జగనే! నిజం చెబితే తల వెయ్యి వక్కలవుతుందన్న శాపం జగన్‌రెడ్డికి ఉన్నట్టుంది. అందుకే -పచ్చి అబద్ధాలే పార్టీ సిద్ధాంతం చేసుకున్న జగన్‌రెడ్డి.. కంటిముందున్న వాస్తవాలను గ్రహించలేకపోతున్నాడు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రగతిరథ చక్రాలపై పరుగులు తీస్తున్న రాష్ట్రాభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నారు. జగన్‌రెడ్డి అసమర్థ నిజ స్వరూపాన్ని గ్రహించి ఏ రాష్ట్ర ప్రజలు తరిమికొట్టారో.. అదే రాష్ట్ర ప్రజలను మరోసారి దగా చేసేందుకు -విలువలు, విశ్వసనీయత ముసుగులో అసత్యాలను ప్రచారం చేయడం జగన్‌కే చెల్లింది!*



ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోవడంతో తాను పేటెంటు పొందిన ఫేక్ ప్రచారాలతో అబద్ధపు పునాదులపై మళ్లీ నిలబడాలని చూస్తున్నాడు. ఐదేళ్ల చీకటి పాలన పోయి ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. నాటి అరాచకపు ఆనవాళ్లను కూకటివేళ్లతో పెకలించివేస్తోంది. కానీ వాస్తవాన్ని అంగీకరించలేని జగన్‌రెడ్డి ప్రజా తీర్పునకు విరుద్ధంగా లేని లక్షణాలు ఉన్నట్టు కలరింగ్ ఇస్తూ తన దుష్ట లక్షణాలను ఇతరులకు అంటగడుతూ పైశాచికానందం పొందుతున్నాడు. శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు చరమగీతం పలికినా అర్థం చేసుకోకపోతే ఎలా జగన్ రెడ్డీ? బెంగుళూరు యలహంక ప్యాలెస్‌లో కూర్చుని అప్పుడప్పుడు టూరిస్ట్‌గా రాష్ట్రానికి వచ్చిపోయే నువ్వు సుమతీ శతకాలు, నీతి ముక్తావళి చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది. నీ అబద్ధాల ఉపన్యాసాలు వినడానికి రాజకీయ విన్యాసాలు చూడటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు.

### హామీల అమలుపై పచ్చి అబద్ధాల చెప్పిందెవరు జగన్‌రెడ్డీ?

85 శాతం హామీలు విస్మరించి 99 శాతం హామీలు అమలు చేశానని చెప్పుకోవడం అబద్ధం కాదా జగన్‌రెడ్డీ? బాబాయ్‌ని చంపి నారాసురచరిత్ర అని రాయించావ్. గాలి జనార్దన్ రెడ్డి ఎవరో తెలీదన్నావ్. ప్రతిపక్షంలో ఉండగా అమరావతే రాజధాని అని అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో మాటమార్చావ్. 2.3 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పావ్. అమ్మఒడి కింద రూ.15 వేలు హామీ ఇచ్చి రూ.13 వేలు చేతిలో పెట్టి మోసం చేశావ్. ప్రత్యేకహోదాపై మడమ తిప్పావ్. పీఆర్సీ 43 శాతం నుండి 23 శాతానికి కుదించి, సీపీఎస్ హామీపై మడమ తిప్పావ్. జాబ్ క్యాలెండర్ పేరుతో అబద్ధాలు చెప్పి యువత భవిత ప్రశ్నార్థకం చేశావ్. ఇవన్నీ అబద్ధాలు, మోసాలు కాదా?

### విలువలు, విశ్వసనీయతకు పాతరేసిన జగన్‌రెడ్డి

విలువలు, విశ్వసనీయ గురించి జగన్‌రెడ్డి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. తల్లీ, చెల్లి విశ్వాసం కోల్పోయిన జగన్ రెడ్డికి విశ్వసనీయత ఎక్కడుంది? నీ తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి దగ్గర పనిచేసిన ఒక్కరైనా నేడు నీతో కలిసి నడవకపోవడం నీ విశ్వసనీయత ఏపాటిదో తెలిపడానికి నిదర్శనం కాదా? మద్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అదే మద్యంతో వ్యాపారం చేశావు. విష పూరిత మద్యంపోసి 35 వేలమంది బలహీన వర్గాల ఆడబిడ్డల తాళి తెంచావు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పులు చేశావు. ఇలాంటి ఘోరాలు విశ్వాస ఘాతుకం కాదా? రాజకీయ ప్రయోజనం కోసం కోడి కత్తి డ్రామా ఆడి దళితుడి జీవితాన్ని ఐదేళ్లు జైలు పాల్జేసిన నువ్వు విశ్వసనీయ గురించి మాట్లాడటమా? దళిత డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును వెనకేసుకురావడం, ఓట్లేసిన దళితులను మోసం చేయడం విశ్వాస ఘాతుకం కాదా? గులకరాయి డ్రామాతో మైనర్ బీసీ బాలుడిని జైలు పాల్జేయడం ఏ విలువల కిందకివస్తుంది జగన్ రెడ్డీ? నీకు విలువలే ఉంటే 11 ఏళ్ల నుంచి కోర్టు విచారణకు ఎందుకు హాజరుకావడంలేదు? వాయిదాల మీద వాయిదాలు ఎందుకు తీసుకుంటున్నావు. నేరాలు చేసి మళ్లీ వాటిని ఇతరులపైకి నెట్టే జగన్‌రెడ్డి కపట నాటకాలకు కాలం చెల్లింది. ప్రజల మానప్రాణాలకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వం వచ్చింది. ప్రజల రక్షణకు, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. ఫేక్ జగన్‌రెడ్డిలాంటి నిందితులను వదిలేది లేదు.

**- భారతి సూరపనేని,**
**పొలిటికల్ అనలిస్టు**

# ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్

- రాష్ట్రంలో తొలిసారి దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షో
- దేశం నలుమూలల నుంచి తయారీదారులతో ప్రదర్శనలు
- 22న కృష్ణానది బెర్మ్ పార్కు వద్ద 5 వేల డ్రోన్లతో షో
- లేజర్ షో, మ్యూజిక్ బ్యాండ్, సాంస్కృతిక కార్యక్రమాలు
- తయారీ, వినియోగంపై డిమానిస్ట్రేషన్లు, ప్యానల్ డిస్కషన్స్
- వివిధ రంగాల్లో సాంకేతిక వినియోగంపై తొమ్మిది సెషన్లు
- డ్రోన్ సిటీ ఆఫ్ ఇండియాగా అమరావతిపై ప్రత్యేక సెషన్
- విజయవంతం చేసేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో ఈనెల 22, 23 తేదీల్లో రెండు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024 విజయవంతానికి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఈ మేరకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి వివిధ శాఖల కార్యదర్శులు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్ట ర్లు, ఎస్పీలు, జేసీలు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌లతో వీడియో సమావేశం నిర్వ హించారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహకారంతో డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సమన్వయంతో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా పెద్దఎత్తున డ్రోన్ సమ్మిట్‌ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రెండురోజుల డ్రోన్ సమ్మిట్ ను పూర్తిగా విజయవంతం చేసేందుకు వివిధ శాఖల కార్యదర్శులు వెంటనే సదస్సు ప్రాం తాన్ని పరిశీలించి అవసరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సదస్సు కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వరకు వక్తలు, ప్రతినిధులు పాల్గొనను న్నారని, 1000 మంది వరకూ వివిధ విద్యాసంస్థలకు చెందిన ప్రతినిధులు, విద్యార్థులు, ప్రొఫెషనల్స్, సాంకేతిక అభిలాషులు పాల్గొంటారని వివరించారు.

### డ్రోన్ల తయారీ, వినియోగంపై సెషన్లు, ప్యానల్ చర్చలు

ఈ రెండురోజుల డ్రోన్ సమ్మిట్‌లో ప్రధానంగా డ్రోన్ల తయారీ, వ్యవసాయ, లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్లను వినియో గం అంశాలపై తొమ్మిది సెషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా డ్రోన్ల సాంకేతికత వినియోగంపై నాలుగు కీలకమైన ప్రజంటేషన్లతో పాటు బిల్డింగ్ కాంప్రహెన్సివ్ డ్రోన్ ఎకో సిస్టమ్ ఇన్ ఆంధ్రప్రదేశ్, అమరావతిని భవిష్యత్తులో డ్రోన్ సిటీ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దే అంశంపై ఒక ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటుందని వివరిం చారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారులు వారి ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలను వేదిక వద్ద ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. డ్రోన్ డిమానిస్ట్రేషన్ కార్యక్రమం కూడా ఉంటుందని వెల్లడించారు. అదేవిధంగా 2030 నాటికి భారత్‌ను గ్లోబ ల్ డ్రోన్ హబ్‌గా రూపొందించడం, డ్రోన్ రెగ్యులేషన్స్ అంశాలపై ప్యానల్ డిస్కషన్స్ ఉంటా యని తెలిపారు. పబ్లిక్ సేఫ్టీ, విపత్తుల నిర్వహణ, డ్రోన్ సాంకేతికత అప్లికేషన్స్ అడాప్షన్, పబ్లిక్ ప్లానింగ్, స్కిల్డ్ మ్యాన్ పవర్ ఫర్ డ్రోన్ ఎకో సిస్టమ్ ఇన్ ఇండియా, పర్యాటక, వినోద రంగాల్లో డ్రోన్స్ ఇన్నోవేషన్, ఏరియల్ ఎక్స్‌పీరియన్సెస్ అంశాలపై ప్యానల్ చర్చలు నిర్వహిస్తారని తెలిపారు. వ్యవసాయ, ఆరోగ్య, లాజిస్టిక్ రంగాల్లో డ్రోన్ల వినియోగం, సర్వే సెటిల్మెంట్లు, భూ రికార్డులు, డిజిటల్ ల్యాండ్ రికార్డుల తయారీలో డ్రోన్ల వినియోగం వంటి అంశాలపై ప్యానల్ చర్చలు జరుగుతాయని వివరించారు.

### దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షో

రెండురోజుల అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024లో భాగంగా 22న సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షో జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా లేజర్ బీమ్ షో, ఫైర్ వర్క్స్, మ్యూజిక్ బ్యాండ్, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ రెండురోజుల డ్రోన్ సమ్మిట్ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి సహా కేంద్ర పౌరవిమానయాన మంత్రి, పలువురు రాష్ట్ర మంత్రులు, కేంద్ర ప్రభుత్వ అధికా రులు, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారని చెప్పారు. డ్రోన్ సమ్మిట్ జరిగే ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో వర్చువల్‌గా పాల్గొ న్న మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ(ఐఅండ్ఐ) ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ డ్రోన్ సమ్మిట్ విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. ఇందుకోసం వివిధ శాఖల నుంచి 10 ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని ఆయా శాఖల కార్యదర్శులను కోరినట్టు తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు తగిన ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సీఎస్‌కు వివరించారు.

# పత్రికా స్వేచ్ఛపై జగన్ ఉక్కుపాదం!



'స్వేచ్ఛగా, నిర్భయంగా చెప్పడానికి.. నీ హక్కును కాపాడటానికి నా ప్రాణాలైనా ధారపోస్తా' అంటాడు ఫ్రెంచ్ తత్వవేత్త వాల్తేర్. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభానికి గత ప్రభుత్వంలో బీటలుపడ్డాయి. వైసీపీ పాలనలో పత్రికా స్వేచ్ఛను పూర్తిగా హరించారు. జర్నలిస్టులపై హత్యలు, దాదులు, పత్రికలపై అక్రమ కేసులువంటి సంఘటనలు కోకొల్లలు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెం.2430 తెచ్చి ప్రశ్నించే పత్రికలపై ఉక్కుపాదం మోపారు. తన అవినీతి పత్రిక సాక్షి కోసం ఇతర పత్రికలను ఐదేళ్లుగా అణగదొక్కిన జగన్‌రెడ్డి.. నేడు పత్రిక స్వేచ్ఛ గురించి మాట్లాడటం హాస్యాస్పదం.

విషపత్రిక సాక్షిలో పత్రికా స్వేచ్ఛపై కథనాలు ప్రచురించడం.. దెయ్యాలు వేదాలు వల్లించడమే. జగన్‌రెడ్డి జమానాలో పదేపదే దుష్టచతుష్టయం అంటూ దినపత్రికలపై విషప్రచారం ఏరీతిన సాగిందో ప్రపంచం మర్చిపోలేదు. ఈటీవీ, ఏబీఎన్, టీవీ5 ఛానళ్ల ప్రతినిధులను అసెంబ్లీ ప్రాంగణంలోకి రానివ్వకుండా ఆంక్షలు విధించి పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించిన దుష్టపాలకుడే.. ఇప్పుడు పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడటం దిగజారుడుతనం.. అవకాశవాదం.

### మీడియా గొంతుపై జీవో 2430 కత్తి

పత్రికలు, మీడియాలపై ఉక్కు పాదం మోపేందుకు ఆనాటి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫిబ్రవరి 27, 2007న జీవో 938ని తీసు కొచ్చారు.తండ్రి దుర్మార్గ వారసత్వాన్ని కొన సాగిస్తూ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి.. అక్టోబర్ 20, 2019న జీవో 2430ని తీసుకొచ్చి మీడియా గొంతునొక్కాడు. జీవో అడ్డుపెట్టుకొని ఏబీఎన్, టీవీ5, ఈ-టీవీ ఛానళ్ల ప్రసారాలు నిలిపేయాలంటూ వైకాపా నాయకులు ఎమ్ఎస్‌వోల మీద బలవంతంగా ఒత్తిడి తెచ్చినప్పుడు జగన్‌రెడ్డికి పత్రికా హక్కులు గుర్తుకు రాలేదా..?

### వైసీపీ పాలనలో జర్నలిస్టులపై దాడులు..

వైసీపీ పాలనలో వైసీపీ నేతల అవినీతి, అక్రమాలను వెలికితీస్తున్నారన్న అక్కసుతో జర్నలిస్టులపై వేధింపులు, అక్రమకేసులు పెట్టి జగన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందారు. పత్రికా కార్యాలయాలపై దాడులకు తెగబడ్డారు. జర్నలిస్టులపై వేధింపుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం సాధించడం.. జగన్‌రెడ్డి దుర్మార్గ పాలనకు నిలువెత్తు నిదర్శనం. అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం సభ కవర్ చేయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణ కర్నూలుజిల్లా పత్తికొండ నియోజకవర్గంలో మద్దికెర గ్రామంలో హెల్త్‌క్లినిక్ ప్రారంభోత్సవానికి వెళ్లిన వీరశేఖర్‌పై, కర్నూలు జిల్లాలో ఈనాడు కార్యాలయాలపై దాడులకు పాల్పడిన వైసీపీ అల్లరిమూకలు నేడు పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడం సిగ్గుచేటు. తునిలో ఆంధ్రజ్యోతి విలేకరి కాతా సత్యనారాయణ హత్య, కోనసీమలోని ఐ పోలవరం ప్రజాశక్తి విలేకరిపై వైసీపీ కార్యకర్తల దాడి, నరసన్నపేట విశాలాంధ్ర విలేకరిపై దాడి.. ఈ ఉదంతాలు చాలు వైసీపీ పాలనలో జర్నలిస్టులకు ఏపాటి రక్షణ ఉండేదో చెప్పడానికి. సుప్రీంకోర్టు తప్పుబట్టిన సెక్షన్ 124ఏ కింద జర్నలిస్టులపై దేశద్రోహం కేసులు పెట్టి వేధించారు. జర్నలిస్టులపై దేశ ద్రోహం కేసులు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 79 నమోదైతే ఒక్క ఏపీలోనే 29 దేశ దోశద్రోహం కేసులు నమోదయ్యాయి. అప్పుడు పత్రికా స్వేచ్ఛ జగన్‌రెడ్డికి గుర్తు రాలేదా..?

### మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులపై అక్రమ కేసులు

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ అవినీతి, అక్రమాలను ప్రశ్నించడమే నేరంగా భావించి కక్షతో టీవీ5 బీఆర్ నాయుడు, సాంబశివరావు, మూర్తిలాంటి సీనియర్ జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించారు. ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై అక్రమ కేసు బనాయించి పత్రికా స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపాడు జగన్‌రెడ్డి.

### సాక్షికి రూ.1,600 కోట్లు దోచిపెట్టిన వైనం

2019 అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐడ్రీమ్ యూట్యూబ్ ఛానల్ యజమాని చిన్న వాసుదేవరెడ్డిని డిజిటల్ కార్పొరేషన్‌కు ఛైర్మన్ గా నియమించి రూ.120కోట్లు దోచుకున్నారు. గత వైసీపీ పాలనలో సాక్షికి ప్రకటనల రూపంలో రూ.1,600కోట్లు ప్రజా సొమ్మును జగన్మోన్ రెడ్డి దోచుకున్నాడు. ఒక్కో సచివాలయానికి రెండు చొప్పున సాక్షి పేపర్లను గత ఐదేళ్లుగా 5 లక్షల కాపీలను సచివాయాలకు బలవంతంగా వేసి ప్రజా సొమ్మును దుబారా చేశారు.

### సాక్షిలో విషపు రాతలు

సాక్షి పత్రికను అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి విష ప్రచారం మొదలుపెట్టాడు. పత్రికల విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా సాక్షిలో విషపు రాతలు రాస్తున్నాడు. గతంలో అమరావతిలో రూ.6 లక్షల కోట్లు దోచుకున్నారని చంద్రబాబునాయుడి క్యారెక్టర్ దెబ్బతీసేలా తప్పుడు రాతలు రాశారు. అలాగే 2019 అక్టోబర్ 22న కపట సాక్షిలో 'చిన్నబాబు చిరుతిండి లక్షా 25 వేలు' అనే కథనాన్ని ప్రచురించి యువనేత లోకేష్ క్యారెక్టర్‌ను దెబ్బ తీసే ఫేక్ రాతలకు పాల్పడ్డాడు. అలాగే విజయవాడ వరదసాయం రూ.203 కోట్లు ఖర్చు చేస్తే రూ.534 కోట్లు బొక్కేశారంటూ తప్పుడు ప్రచారం కావించాడు. ఇవి కాదా పత్రికా స్వేచ్ఛను దెబ్బతీయడం..

వైసీపీ పాలనలో ప్రజాపక్షాన నిలుస్తున్న జర్నలిస్టులు, విలేకర్లు, మీడియా, పత్రికలపై జగన్‌రెడ్డి జులుం చెలాయించి పత్రికా స్వేచ్ఛను అణచి వేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పత్రికలకు మళ్లీ స్వేచ్ఛ లభించింది. రాష్ట్రంలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు హెల్త్‌స్కీం పథకం ద్వారా రూ.2లక్షల వరకు వైద్య సేవలు అందించడం జరుగుతోంది.

- మంగిపల్లి ఎలీషా బాబు,
అనలిస్ట్

బతుకుతెరువుకు ఊరొదిలి వెళితే

# భూ కబ్జా చేసేశారు




- ◆ ప్రజావినతుల కార్యక్రమంలో బాధితురాలి ఆవేదన
- ◆ భూమిని విడిపించి న్యాయం చేయాలని నేతలకు గోడు
- ◆ అర్జీలు స్వీకరించిన వర్ల రామయ్య, టీడీపీ నాయకులు

మంగళగిరి(చైతన్యరథం): బతుకుతెరువు కోసం ఉన్న ఊరు విడిచి వెళితే తన 3.37ఎకరాల భూమిని కబ్జా చేశారని పాత గుంటూరుకు చెందిన ఎన్.లక్ష్మి శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. తమ సొంత ఊరు ప్రకాశం జిల్లా కోవిలంపాడులో కబ్జాకు గురైన ఆ భూమిని విడిపించాలని విన్నవించింది. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ శాసనమండలి ఛైర్మన్ షరీఫ్,నూరా సుధాకర్‌రెడ్డిలకు వినతిపత్రం ఇచ్చి న్యాయం కోసం అభ్యర్థించారు. అర్జీలు స్వీకరించిన నేతలు సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- ముస్లిం పిల్లల భవిష్యత్ కోసం గత టీడీపీ ప్రభుత్వంలో బాలికల హాస్టల్ నిర్మాణం, ఐటీఐ కళాశాల మంజూరుచేసి నిర్మాణం పూర్తి అయినా గత ఐదేళ్ల ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముస్లింలపై,టీడీపీపై కక్షపూరిత ధోరణితో కళాశాలకు అధ్యాపక సిబ్బంది, హాస్టల్ సిబ్బందిని కేటాయించకుండా చేశారని నరసరావుపేటకు చెందిన పలువురు ముస్లింలు ఫిర్యాదు చేశారు.
- వైసీపీ నాయకుడు రాటకొండ సుబ్బరాయుడు తన పొలానికి దారి కోసం మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రోద్బలంతో తమపై అక్రమ కేసులు పెట్టి పోలీసులతో కొట్టించారని అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తిమ్మయ్యగారిపల్లెకు చెందిన హరిబాబుతో పాటు పలువురు ఫిర్యాదు చేశారు. దానికి అప్పటి తహసీల్దార్ శిరీష, స్థానిక పోలీసులు సహకరించారని తెలిపారు. తహసీల్దారు వల్ల గతంలో ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకుందని.. ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
- ప్రకాశం జిల్లా దర్శి మండలం బసిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఉప్పు చిన్న అంజయ్య తన సమస్యను వివరిస్తూ తన భూమిని గత ప్రభుత్వంలో తమకు తెలియకుండా చింతా హనుమయ్య అనే వ్యక్తి ఆయన పేరు మీద ఆన్‌లైన్‌లో ఎక్కించు కున్నాడని, దాన్ని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.
- అధికారులు వైసీపీ నేతలతో కుమ్మక్కై తమ భూమికి దొంగ పత్రాలు సృష్టించి ఇతరుల పేరు మీదకు ఎక్కించారని విచారించి న్యాయం చేయాలని అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పి.సిద్ధరాంపురం గ్రామానికి చెందిన వడ్డె గంగన్న వినతిపత్రం అందజేశాడు.
- కృష్ణా జిల్లా కంకిపాడు మండలం కోమటిగుంట గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్‌లు లేవని,వెంటనే నిర్మించి పల్లె అభివృద్ధికి సహకరించాలని కోమటిగుంట గ్రామస్తులు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.
- రాష్ట్రంలో టైలరింగ్ రంగం దీన స్థితికి చేరుకుంటుందని..టైలరింగ్ రంగం వృత్తి మీద ఆధారపడిన వారికి సరైన పని దొరకక ఇబ్బందులు పడుతున్నారని తమను ప్రభుత్వం ఆదుకోవాలని టైలర్స్ ఫెడరేషన్ మాజీ ఛైర్మన్ స్వామి వినతి ఇచ్చి అభ్యర్థించారు.
- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం పరిధిలోని ఆం కాలమ్మ చెంచుగూడెంలో 26 చెంచు కుటుంబాలకు చెందిన తాము నివాసం ఉంటున్నామని, తమకు ఉపాధి కల్పించి చెంచు గూడెంలో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కాలినీవాసులు పలువురు విజ్ఞప్తి చేశారు.
- మాజీ సైనికోద్యోగికి చెందిన పొలాన్ని ప్రభాకర్ అనే వ్యక్తి అధికారులను మేనేజ్ చేసి ఆక్రమించు కున్నాడని, వాస్తవాలను పరిశీలించి మహేష్‌కు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా ఆలూరుకు చెందిన ఎన్.అరుణదేవి విన్నవించారు.
- కర్నూలు జిల్లా ఆదోని మండలం గణేకల్లు గ్రామంలో 600 కుటుంబాలు ఉన్నాయని..గ్రామంలో 10, 15 రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేయడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని బి.పెద్దవిరూపాక్షి కోరారు.
- నక్కపల్లి మండలం దేవరం గ్రామంలో సర్వే నెంబర్ 244/1లో ఉన్న 6.44 సెంట్ల ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని, అలాగే 240/2లో ఉన్న ప్రభుత్వ భూమిని కమ్యూనిటీ హాలు, ఇతర అవసరాలకు కేటాయించాలని ఆ గ్రామానికి చెందిన అప్పారావు అనే వ్యక్తి వినతిపత్రం ఇచ్చాడు.
- గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పించాలని పలువురు విద్యార్థులు అభ్యర్థించారు. తమ ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని మరికొంత మంది నిరుద్యోగులు అర్జీలుఇచ్చారు.



# ప్రగతి సాధకాలు.. ఈ పాలసీలు!



స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఆరు కొత్త పాలసీలను రూపొందించి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకేరోజు ఆరు కీలక రంగాలకు ఒకేసారి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరు కొత్త పాలసీలు ఆకర్షణీయం, ఆదర్శంగా నిలవనున్నాయి. వివిధ రంగాల్లో తీసుకొచ్చిన ఆరు అద్భుత పాలసీలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభంకానుంది. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి తెచ్చిన నూతన పాలసీల ఫలితంగా పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ స్వర్ణధామం కానుంది. రాష్ట్రాభివృద్ధికి ఇదొక శుభపరిణామమని చెప్పాలి. ప్రభుత్వం తెచ్చిన నూతన పాలసీలు పారిశ్రామిక వికాసంపై విశ్వాసం కలిగిస్తున్నాయి. పారిశ్రామికవేత్తలు, వ్యాపార దిగ్గజాలు తరలివచ్చేలా, విదేశీ కంపెనీలు సైతం పెట్టుబడులు పెట్టడానికి ఆకర్షణీయంగా, ఆదర్శంగా ఉన్నాయి. అపారమైన పట్టుదలతో ప్రపంచ నలుమూలలనుంచి పెట్టుబడులు సాధించి సంపద సృష్టించే దిశలో వున్నారు సీయం చంద్రబాబు. పెట్టుబడులు వెల్లువలా వచ్చేలా నూతన పారిశ్రామిక విధానాలు రూపొందించారు. ప్రధానంగా పీపుల్ పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ పద్ధతిలో తీసుకురానున్న ప్రైవేటు పారిశ్రామిక పార్కులు రాష్ట్రంలో అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తాయి అనడంలో సందేహం లేదు. పార్కుల ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడం పారిశ్రామికవేత్తలకు కొత్త ఉత్సాహాన్నిస్తుంది. రానున్న ఐదేళ్లలో 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఒక సంకల్పంతో తీసుకొచ్చిన కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతికి సూచికలు కాగలవు. ఈ పాలసీలు రాష్ట్రంలో పారిశ్రామిక వెలుగులు విరజిమ్మనున్నాయి. పారిశ్రామికవేత్తలకు ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలవాలని నిర్ణయించింది ప్రభుత్వం. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఆకర్షించి రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఆవిష్కరణలకు దోహదపడేలా నూతన పాలసీలను రూపొందించారు. ఈ నూతన పాలసీలతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడిదారులు బారులు తీరే అవకాశముంది. నూతన పారిశ్రామిక పాలసీలు అమల్లోకి వచ్చాక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చినవారికి అదనపు ప్రోత్సాహకాలు అందించనున్నారు. ఎంత పెట్టుబడి పెట్టారనేది ముఖ్యం కాదు. ఎన్ని ఉద్యోగాలు, ఎంత ఉపాధి కల్పించారనేదే ప్రాధాన్యంగా జాబ్ ఫస్ట్ నినాదంతో కీలక పాలసీలను రూపొందించారు. ప్రస్తుత ఎనర్జీ పాలసీలో పెట్టుబడిదారులకు అనేక సానుకూల అంశాలు. సోలార్ ఎనర్జీకి 25శాతం, గ్రీన్ హైడ్రోజన్‌కు 30శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీయం. అలాగే పారిశ్రామికవేత్తలకు ముఖ్యంగా మహిళలకు ప్రకటించిన ఇన్సెంటివ్‌లు గతంలో ఎవరూ ప్రకటించలేదు కూడా.

పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు రెడ్‌కార్పెట్ స్వాగతం పలుకుతోంది ప్రభుత్వం. పారిశ్రామికరంగానికి చెందిన అనుభవజ్ఞులతో సంప్రదింపులు జరిపి అద్భుత పారిశ్రామిక పాలసీలూ సిద్ధం చేసింది కూటమి ప్రభుత్వం. వ్యాపార కార్యకలాపాలకు అనువుగా దేశంలోనే ది బెస్ట్ బిజినెస్ ఎకో సిస్టంను అభివృద్ధి చేయనుండటంతో పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామంగా నిలవనున్నది. ఆంధ్రప్రదేశ్‌లోనూ పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి తరుణం ఎప్పుడూ రాదు. పెట్టుబడులతో, పెట్టుబడిదారుల వ్యాపారంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందనుంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆరు పాలసీలు గేమ్ చేంజర్లుగా నిలవనున్నాయి. పారిశ్రామికవేత్తలకు మళ్లీ నమ్మకం కుదిరేందుకుగాను అమరావతే ఏకైక రాజధానిగా ఉంటుందని ప్రకటించారు. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చెయ్యనున్నారు. జాబ్ ఫస్ట్ అనే నినాదంతో పారిశ్రామిక విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయ్యడం యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రభుత్వ పట్టుదలకు, చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. పెట్టుబడుల ఆకర్షణ.. ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఎలక్ట్రానిక్, ఇండస్ట్రియల్, క్లీన్ ఎనర్జీ, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ డెవలప్‌మెంట్, ఎంఎస్‌ఎంఇ పాలసీ, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పాలసీలను రూపొందించారు.. ఉద్యోగాల కల్పన ఆధారంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం, పారిశ్రామికవాడల్లోనూ.. పరిశ్రమల ఏర్పాటులోనూ సామాజిక సమతుల్యతను పాటిస్తూ.. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను భాగస్వాములను చేయనున్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన వాతావరణాన్ని ఏర్పాటుచేసి, రాష్ట్రమంతా గ్రీన్ ఎనర్జీ హబ్‌గా, నౌకాశ్రయాలను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లుగా మార్చనున్నారు. వన్ ఫ్యామిలీ -వన్ ఎంటర్‌ప్రెన్యూర్ నినాదంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగాలు చేయడమే కాదు, ఉద్యోగాలు కల్పించే స్థాయికి మన యువత ఎదగాలని, యువత భవిష్యత్తు బంగారం చెయ్యాలని ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తీసుకొచ్చి సంపద సృష్టించి తద్వారా పెరిగిన ఆదాయాన్ని పేదల కోసం ఖర్చు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అట్లాగే ఏపీని ప్రపంచానికే ఆక్వాకల్చర్ హబ్‌గా, రాయలసీమ ఫ్రూట్ బాస్కెట్ హబ్‌గా మార్చాలని, పెట్టుబడిలేని సహజసిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఆ ఉత్పత్తులకు బ్రాండింగ్ చేయించి, ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు, దక్షిణకోస్తా, రాయలసీమల్లో ప్రత్యేక ఎంప్లాయ్మెంట్ జోన్లు సృష్టించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో యువతకు అవకాశం కల్పించనున్నారు.

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ క్రమంగా గమ్యస్థానంగా మారుతోందని చెప్పడానికి ఇప్పటికే లులూ, ఒబెరాయ్, బ్రూక్‌ఫీల్డ్, సుజలాన్‌వంటి సంస్థలు ముందుకు రావడం, ఇప్పుడు టీసీఎస్ కూడా విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించేందుకు సంసిద్ధం కావడంతో విశాఖ ఐటీ హబ్‌గా మారనున్నదని చెప్పవచ్చు. దీంతో ఉత్తరాంధ్ర యువత ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నైవంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు. అంతేకాదు అమరావతి కేంద్రంగా రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో జోనల్ ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. రాయలసీమను అభివృద్ధి కేంద్రంగా మార్చాలని, స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా రాష్ట్రానికి గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని, ఉత్తరాంధ్ర ప్రాంతంలో పోర్టులు టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టి ఉపాధి కల్పనతోపాటు రాష్ట్రం అభివృద్ధి, సంపద పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక సంకల్పంతో చంద్రబాబు పారిశ్రామికాంధ్ర ఆవిష్కరణకు కృషి చేస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నవ్యాంధ్రను జాతీయస్థాయిలో అగ్రభాగాన నిలిపిన చంద్రబాబు, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అగ్రభాగాన నిలపాలని నిర్ణయించారు. సుదీర్ఘ తీరప్రాంతం, అపార ఖనిజ సంపద, నౌకాశ్రయాలు, సరసమైన ధరలకు సరిపడా భూమి, మానవ వనరులు, నీరు, విద్యుత్తు, పెట్టుబడి రాయితీలు, మనం కల్పించే సౌలభ్యాలు, ప్రోత్సాహకాలు, నాయకుడి చిత్తశుద్ధి, సమర్థత, క్యారెక్టర్ భారీగా పెట్టుబడులకు వరంకానున్నాయి. ఆకర్షణీయమైన, ఆదర్శనీయమైన నూతన పారిశ్రామిక పాలసీలు ప్రకటించడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి బాటలు వేశారు సీఎం చంద్రబాబు. విభజన సమయంలోనూ రాష్ట్రంలో పెద్ద పరిశ్రమలు లేవు. కానీ చంద్రబాబు కృషితోనే అనేక భారీ పరిశ్రమలు బారులుతీరాయి. అన్నీ కోల్పోయిన రాష్ట్రంలో పెద్దమొత్తంలో పెట్టుబడులు ఆకర్షించి లక్షలమందికి ఉపాధి కల్పించడం చంద్రబాబుకే సాధ్యమైంది ఆనాడు. ఇప్పుడు కూడా పెట్టుబడులు సాధించి రాష్ట్రాభివృద్ధికి బాటలు వెయ్యబోతున్నారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అత్యంత కీలకమైన అడుగులు వెయ్యడం అభినందనీయం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన సానుకూల పెట్టుబడి వాతావరణాన్ని జగన్ ప్రభుత్వం ధ్వంసం చేసిన పరిస్థితుల్లో.. తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పునాదులను పటిష్టపర్చి పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేసి ఆర్థికాభివృద్ధిని పెంచడం కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు.

- నీరుకొండ ప్రసాద్

## ట్రాక్టర్లతోనూ ఇసుక తీసుకెళ్లొచ్చు

- ఉచిత ఇసుక విధానంలో మార్పులు
- ఇప్పటి వరకు ఎడ్లబండ్లకు మాత్రమే అనుమతి
- స్థానిక అవసరాలకు ట్రాక్టర్లతోనూ ఉచిత ఇసుక తరలింపునకు వెసులుబాటు
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఉత్తర్వులు జారీ చేసిన గనుల శాఖ ముఖ్య కార్యదర్శి మీనా

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విషయంలో శుభవార్త చెప్పింది. రీచ్‌ల నుంచి ఇసుకను ట్రాక్టర్లల్లో తీసుకెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో స్థానిక అవసరాలకు ఇసుకను తీసుకెళ్లేందుకు కేవలం ఎడ్ల బండ్లకు మాత్రమే ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రస్తుతం ట్రాక్టర్లకూ అవకాశం కల్పిస్తూ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసారు. స్థానిక అవసరాల కోసం మాత్రమే ట్రాక్టర్లలో ఇసుకను తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇసుక పాలసీలో సవరణ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలకు ఇసుక కొరత రావద్దన్న ఉద్దేశంతో స్థానిక అవసరాలకు వాడుకునేలా ట్రాక్టర్లలో ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఇసుక లభ్యత లేదన్న కారణంతో ఇంటి నిర్మాణాలు ఆగిపోరాదని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఉత్తర్వుల్లో తెలిపారు. స్థానిక అవసరాలకు సరిపడేంత మోతాదులో ఇసుక రవాణాకు అనుమతించాలని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. గ్రామాల్లో నిర్మాణాలకు ఆటంకం లేకుండా స్థానిక అవసరాలకు సమీపంలోని వాగుల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లవచ్చని, అవసరమైనవారు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లలోనూ రవాణా చేసుకోవచ్చని మీనా వెల్లడించారు.

## యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునఃనిర్మాణానికి చర్యలు

**పల్లెపండగ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి(చైతన్యరథం): బాపట్లజిల్లా బల్లికురవ మండలం అంబడిపూడి గ్రామంలో జరిగిన "పల్లెపండగ కార్యక్రమం"లో అధికారులు, కూటమి నేతలతో కలసి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ముందుగా రూ.30 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి,భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.అనంతరం మీడియాతోమాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే



రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, రాష్ట్రవ్యాప్తంగా 3వేల కిలోమీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని, ఆనాడు జగన్‌రెడ్డి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు?. 25వేల గోకులాలు నిర్మించి పాడి రైతులకు అండగా ఉండేలా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఉద్యానవన రైతుల కోసం 65 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగుచేసి హార్టికల్చర్‌హబ్‌గా తీర్చిదిద్దేలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధికి పునరంకితం కావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునఃనిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు.

నూతనరోడ్లు, మరుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రెయి న్లు అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు.

# పెట్టుబడులు అడ్డుకునేందుకు జగన్ కుట్రలు

## - హోం మంత్రి అనిత ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా జగన్ రెడ్డి తీరు మారలేదని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. అవాస్తవాలు, అభూత కల్పనలతో ప్రభుత్వంపై బురద జల్లడమే ఏకైక కార్యక్రమంగా పెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ సమావేశానికి హాజరైన పలువురు మంత్రులు, ఎంపీలు మీడియాతో మాట్లాడారు. మంత్రి అనిత మాట్లాడుతూ జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామన్నారు. రోజుకో అబద్ధం చెప్పి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు. ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ధీమా వ్యక్తం చేశారు.

**జగన్ రాక్షసపాలనను జనం మర్చిపోరు: మంత్రి అనగాని**



ఈ సారైనా ప్రతిపక్ష హోదా వస్తుందేమోనని జగన్ ఆశిస్తున్నారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లు వైసీపీ సాగించిన రాక్షస పాలనను ప్రజలు జీవితంలో మర్చిపోలేరన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగి మూడేళ్లవుతోందని గుర్తుచేశారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని మంత్రి హెచ్చరించారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిదే విజయం: మంత్రి నిమ్మల**



రైతు సంఘాలు, నీటి సంఘాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. రైతు ప్రాతినిధ్యంతోనే ఈ సంఘాల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు జగన్ పాలనలో అన్ని విధాలా నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టి అభివృద్ధి బాట పట్టించేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు.

**ఎవరు తప్పు చేసినా చంద్రబాబు సహించరు: మంత్రి మండిపల్లి**



క్రమశిక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. సొంత పార్టీ నేతలు సహా ఎవరు తప్పు చేసినా ఆయన సహించరన్నారు. ప్రజలకు సుపరిపాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు.

**వైసీపీ ఇక కనుమరుగే: ఎంపీ కేశినేని**



అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నేతలు తప్పుల మీద తప్పులు చేశారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. మళ్లీ అధికారంలోకి వచ్చి టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టాలని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పగటి కలలుకంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా జీవితంలో వైసీపీ ఇక కనపడదని.. ఈ విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు.

**పార్టీ సభ్యత్వంపై ఆసక్తి: ఎంపీ కలిశెట్టి**



దేశ విదేశాల్లోని తెలుగువారంతా పార్టీ సభ్యత్వంపై ఆసక్తి చూపిస్తున్నారని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. శాశ్వత సభ్యత్వానికి చాలా మంది ముందుకొస్తున్నారని చెప్పారు.

---

## కోడికత్తి కేసు..

## విచారణకు జగన్ డుమ్మా

**- నిందితుడు శ్రీను తరపు న్యాయవాది ఆగ్రహం**

**- మంత్రిగా ఉన్న లోకేష్ పరువు నష్టం కేసు విచారణకు హాజరయ్యారు**

**- సాధారణ ఎమ్మెల్యే జగన్‌కు వచ్చిన అడ్డేమిటి**



విశాఖపట్నం: విశాఖ ఎన్ఐఏ కోర్టులో శుక్రవారం జరిగిన కోడికత్తి కేసు విచారణకు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హాజరు కాలేదు. జగన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు జనుపల్లి శ్రీనివాస్, ఆయన తరపు న్యాయవాది సలీం, దళిత సంఘాల నేతలు కోర్టుకు వచ్చారు. అయితే కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాల్సిన జగన్ మాత్రం కోర్టుకు రాలేదు. గత ఐదేళ్లపాటు తాను ముఖ్యమంత్రినని, అధికారిక విధుల్లో తీరిక లేకుండా ఉన్నానంటూ కోర్టు విచారణకు జగన్ డుమ్మా కొట్టారు. అయితే ప్రస్తుతం పులివెందుల ఎమ్మెల్యేగా మాత్రమే జగన్ ఉన్నారు. ఇదే విషయాన్ని న్యాయవాది సలీం న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదోపవాదనలు విన్న ఎన్ఐఏ కోర్టు విచారణను నవంబర్ 15కి వాయిదా వేసింది.

విచారణ అనంతరం న్యాయవాది సలీం, దళిత సంఘాల నేత బూసి వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఐదేళ్లపాటు విచారణకు హాజరు కాకుండా, వాంగ్మూలం ఇవ్వకుండా కోర్టులను వైఎస్ జగన్ అపహాస్యం చేస్తున్నారని సలీం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ఐటీ, విద్యాశాఖల మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఓ పరువు నష్టం కేసులో కోర్టుకు హాజరయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం సాధారణ ఎమ్మెల్యేగా ఉన్న జగన్ ఎందుకు కోర్టుకు హాజరు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. జైల్లో ఉన్న వైసీపీ నేతలను కలిసేందుకు వెళ్లినప్పుడు లేని అభ్యంతరం జగన్‌కు ఇప్పుడెందుకని దళిత నేత బూసి వెంకటరావు ప్రశ్నించారు. వాంగ్మూలం ఇచ్చేందుకు ఆయనకు ఉన్న ఇబ్బంది ఏంటో చెప్పాలని నిలదీశారు. ఇంకా ఎన్నాళ్లు వ్యవస్థల నుంచి తప్పించుకుని తిరుగుతారని బూసి వెంకటరావు మండిపడ్డారు.

---

# రాయలసీమలో మహిళలకు ప్రత్యేక ఇంజనీరింగ్ కళాశాల

## - ఏర్పాటు చేయాలని విద్యా మంత్రి లోకేష్‌కు మంత్రి సత్యకుమార్ యాదవ్ వినతి

అమరావతి (చైతన్యరథం): ఆధునిక విజ్ఞాన, ఆర్థిక వ్యవస్థలో మహిళా సాధికారికతపై గట్టి సందేశం పంపే విధంగా రాయలసీమలో మహిళలకు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు వైద్యఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రి లోకేష్‌కు శుక్రవారం మంత్రి సత్యకుమార్ ఒక లేఖ రాశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అటు ఉమ్మడి రాష్ట్రంలోనూ. తరువాత విభజిత ఆంధ్రప్రదేశ్‌లోనూ.. అంతర్జాతీయంగా అందుబాటులోకి వచ్చిన అనేక సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకుని అద్భుతాలు సాధించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మనం కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యుగంలో పయనిస్తున్న తరుణంలో జనాభాలో సగం వున్న మహిళలకు స్థిరమైన అభివృద్ధి అవకాశాలు కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. ముఖ్యంగా రాయలసీమ సామాజిక, ఆర్థిక పరిస్థితులను, విభిన్నమైన పాలనను అందించాలన్న ఎన్డీయే కూటమి సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇదేనని లేఖలో సత్యకుమార్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ధర్మవరంలో ప్రత్యేకంగా మహిళల కోసం ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని అనంతపురం జేఎన్టీయూ ప్రతిపాదించిందని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)ను తన లేఖతో జత చేశారు. ఈ డీపీఆర్‌ను పరిశీలించి అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్‌ను మంత్రి సత్యకుమార్ కోరారు.



**వరద బాధితుల సహాయార్థం రూ. 50 వేలు విరాళం**

విజయవాడ ప్రాంతంలో వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లికి చెందిన విజ్ఞాన భారతి విద్యాలయ కరస్పాండెంట్ ఎం. వెంకటకృష్ణ.. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 50 వేలు విరాళం అందించారు. దీనికి సంబంధించిన చెక్కును శుక్రవారం సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు అందజేశారు. సాటి మనుషులు ఆపదలో ఉండగా ఆదుకోవడం తన బాధ్యతగా భావించి తనవంతుగా సహాయం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణకు మంత్రి సత్యకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# మైనార్టీ సోదరుల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి

**- రాయచోటిలో షాదీఖానా ఏర్పాటు చేయాలి**

**- మంత్రి ఫరూక్‌కు మంత్రి మండిపల్లి వినతి**



విజయవాడ (చైతన్యరథం): మైనారిటీల అభ్యున్నతి కోసం చర్యలు తీసుకోవాలని మైనార్టీశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. మంత్రి ఫరూక్‌తో శుక్రవారం సమావేశమయిన మంత్రి మండిపల్లి., మైనారిటీలు విద్యాపరంగా, సామాజిక, ఆర్థిక రంగాల్లో పురోగతి సాధించేలా, ప్రత్యేకించి అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న మైనారిటీల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలని కోరారు. రాయచోటి నియోజకవర్గంలో షాదీఖానా ఏర్పాటు చేయాలని, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం విద్యాపరమైన రాయితీలను అందించాలని కోరారు. మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, యువత అభివృద్ధి కోసం శిక్షణ, ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా కార్యాచరణ చేపట్టాలన్నారు. మైనారిటీల్లో ఆర్థిక వెనుకబాటుతనం సమస్యను పరిష్కరించి పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో వారు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్‌ని మంత్రి మండిపల్లి కోరారు.

